



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 86 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 6 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## కొలువుదీరిన 'మహా' ప్రభుత్వం



### బీజేపీ మిత్రధర్మం ఇదే!

**ముంబై :** చాలా రోజుల సస్పెన్స్ తర్వాత మహారాష్ట్రలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఈ "మహాయుతి" కూటమి ప్రభుత్వంలో బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. మిత్రధర్మాన్ని పాటిస్తూ బీజేపీ అధిష్టానం శివసేన అధినేత ఏక్ నాథ్ శిండే, ఎన్సీపీ అగ్రనేత అజిత్ పవార్ లకు ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించింది. మహారాష్ట్రలో

మిగతా 2


## "పిల్లల ఏడుపే ఎర"

### ఇజ్రాయెల్ పై హ్యూమన్ రైట్స్ సంచలన ఆరోపణ!



**ఇజ్రాయెల్ :** గత ఏడాది హమాస్ ఉగ్రవాదులు చేసిన ఓ పని వల్ల ప్రాప్తించిన ఫలితాన్ని గాజా ప్రజలు అనుభవిస్తున్న సంగతి తెలిసిందే. గత ఏడాది ఇజ్రాయెల్ ప్రజలపై హమాస్ ఉగ్రవాదులు చేసిన ఊచకోత ఫలితంగా... గాజా వణికిపోతూనే ఉంది. ఇప్పటికే కాంక్రీట్ పౌండర్ తో గాజా మొత్తం నిండిపోయిందని అంటున్నారు. ఈ సమయంలో ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. ఇజ్రాయెల్ సైన్యం దాడులకు గాజా చిగురుటాకులా వణికిపోతున్న సంగతి తెలిసిందే. బంధీలను అప్పగించేస్తే

మిగతా 2




## కాకినాడ పోర్టు కేసులో సీఐడీ దూకుడు

### జగన్ టార్గెట్ ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ సీ పోర్టు వ్యవహారంలో సీఐడీ వైసీపీ నేతల మీద కేసులు నమోదు చేసిన నేపధ్యంలో ఏపీ మాజీ సీఎం వైసీపీ చీఫ్ జగన్ మీద టీడీపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. వైసీపీ అధినాయకత్వం చుట్టూనే కాకినాడ పోర్టు వ్యవహారం ఉందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. కర్నాటి వెంకటేశ్వరరావు అలియాస్ కేవీ రావు సీఐడీకి ఇచ్చిన ఫిర్యాదుతో అనేక తెర వెనక విషయాలు ఉన్నాయని అంటున్నారు. ఈ ఫిర్యాదులో కేవీ రావు చెప్పినదేంటంటే కాకినాడ సీ పోర్టు, సెజ్ లోని 3,609 కోట్ల వాటాలు బలవంతంగా లాక్కున్నారు అని. అంతే కాదు తాము ఇచ్చిన దానిని పుచ్చుకుని సంతకాలు చేయాలని కూడా వైసీపీ నేతలు బెదిరించారు అని కేవీ రావు సీఐడీకి చేసిన ఫిర్యాదులో ఉందని అంటున్నారు. తప్పుడు ఆడిట్ నివేదికతో బెదిరించి వాటాలు అరబిందో పరం చేసుకున్నారని

మిగతా 2

## ఎంతటోళ్లయినా శిరస్సు వంచాల్సిందే


### ఆ ఛరిష్మా అలాంటిది- అదే హైలైట్



**ముంబై :** మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవిస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ బాధ్యతలను అందుకోవడం ఆయనకు ఇది మూడోసారి. తొలి

మిగతా 2

## ఏపీలో ఆ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా అద్భుత స్పందన



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన పథకాలను ఒక్కొక్కటిగా మాలు చేస్తుంది. ఇక దీపావళి రోజున ప్రారంభించిన దీపం -2 పథకం రాష్ట్ర వ్యాప్తంగా

మిగతా 2

### జగన్ విషయంలో

## అన్నంతపని చేసిన షర్మిల




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సెకీతో ఒప్పందాలపై లోతుగా పరిశీలన చేయాలని కేంద్ర విద్యుత్ నియంత్రణ సంస్థ లేఖ రాస్తున్నామని.. ఇదే సమయంలో.. సెకి ఒప్పందంపై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టాలని ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రకటించిన షర్మిల.. తాజాగా అన్నంతపని చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అవును... ముందుగా ప్రకటించినట్లుగానే ఏసీబీకి షర్మిల ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు.. అదానీ అనే పారిశ్రామికవేత్త ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఓ విద్యుత్ ఒప్పందం చేసుకునే క్రమంలో... నాటి ముఖ్యమంత్రి జగన్ కు రూ.1,750 కోట్లు లంచం ఇచ్చారనే విషయం అమెరికా దర్యాప్తు సంస్థలు బయట పెట్టాయని అన్నారు. అదానీ 2021 ఆగస్టులో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను కలిశారని.. సోలార్ పవర్ డీల్ ఆంధ్ర రాష్ట్రం 7వేల మెగావాట్లు కొనేటట్టుగా డీల్ మాట్లాడుకునే విషయంపై వీరిద్దరి మధ్య ఒప్పందం జరిగిందని, ఒప్పందం ప్రకారం రూ.1,750 కోట్లు లంచం వ్యవహారంపై పలు ప్రూఫ్స్ తెరపైకి

మిగతా 2

## అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక సంస్థ !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మక సంస్థలు కొలువు తీరుతున్నాయి. ఇప్పటికే పలు విద్యా సంస్థలు సీఆర్డీఏతో చర్చలు చేసాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలకు స్థలాల కేటాయింపు పూర్తైంది. వచ్చే నెల నుంచి అమరావతిలో మధ్యలో నిలిచిన నిర్మాణాలు పూర్తి చేసే పనులు ప్రారంభం కానున్నాయి. అదే విధంగా అమరావతిలో భూ కేటాయింపుల పైన నిర్ణయాలు జరుగుతున్నాయి. ఈ సమయంలోనే అమరావతికి ప్రతిష్ఠాత్మక బిట్స్ సంస్థ తమ క్యాంపస్ ఏర్పాటుకు సిద్ధమైంది. అమరావతిలో బిట్స్ అమరావతి లో వేగంగా అడుగులు పడుతున్నాయి. మధ్యలో

మిగతా 2



## కూటమి సర్కార్‌పై జగన్ కీలక వ్యాఖ్యలు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** డోర్ డెలివరీతో ప్రతి పథకం ఇంటికి అందించే పాలన మనదైతే.. నేడు డోర్ డెలివరీ మాట సంగతి దేవుడెరుగు.. టీడీపీ కార్యకర్తల చుట్టూ తిరిగితే తప్ప వచ్చే పరిస్థితి కూడా లేదు. ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే.. మళ్లీ పథకాలు ఎలా ఉన్నాయని అంటూ జగన్ ఎద్దేవా చేశారు. అవును... తాడేపల్లి క్యాంపు ఆఫీసులో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాకు చెందిన పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్... పార్టీ నేతలకు దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పాలనపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరు నెలల్లోనే కూటమి పాలనపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. కేవలం వైసీపీ ప్రభుత్వం మాత్రమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసిందని సగర్వంగా చెప్పగలమన్న వైఎస్ జగన్... మామూలుగా రాజకీయ పార్టీలు ఎన్నికల్లో మేనిఫెస్టో అంటూ రంగు రంగుల కాగితాలు ఇచ్చి, ఎన్నికలు అయిపోగానే దాన్ని చెత్తబుట్టలో పడేసే పరిస్థితుల నుంచి.. తొలిసారి మేనిఫెస్టోను తూచ తప్పకుండా అమలుచేశామని అన్నారు. వైసీపీ దృష్టిలో మేనిఫెస్టో అంటే భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావిస్తూ.. అందులో 99శాతం వాగ్దానాలు అమలు

మిగతా 2

## టీడీపీలోకి ఆళ్ల నానీ !

### స్థానిక నేతలతో బాబు మాటలకు అర్థం?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాల్లో నిత్యం ఏదో ఒక ఆసక్తికర పరిణామం జరుగుతునే ఉంటుందని.. ఏపీలో పాలిటిక్స్ ఎవ్రీ మినిట్ ఆన్ లైవ్ అని అంటుంటారు. ప్రధానంగా ఎన్నికల సమయంలో మాత్రమే కాదు.. ఎప్పుడూ ఈ హడావిడి ఉంటూనే ఉంటుంది! ఈ క్రమంలో తాజాగా ఆళ్ల నాటి టీడీపీ ఎంట్రీపై చంద్రబాబు క్లారిటీ ఇచ్చినట్లేనా అనే చర్చ తెరపైకి వచ్చింది. ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం వైసీపీ నేతలు పలువురు పార్టీలు మారిన సంగతి తెలిసిందే. వాస్తవానికి 11 స్థానాలు మాత్రమే గెలిచిన పార్టీలో జరగాల్సినన్ని జంపింగులు

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## అదాని సేవలో ఆ ముగ్గురు

ఒప్పందం ప్రకారం 3,000 మె.వా అదాని సౌర విద్యుత్ సరఫరాను సెకి గత సెప్టెంబరులో ప్రారంభించాలి. అయితే, అది వాయిదా పడింది. వచ్చే జనవరి నుంచి సరఫరా ప్రారంభమవుతుందని సెకి తెలిపింది. ఆ విద్యుత్ సరఫరా జరగాలంటే, అదాని ప్లాంట్లలో ఉత్పత్తి ప్రారంభించాలి. ప్రసారం చేసేందుకు పిజిసిఐఎల్ (పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)తో అవసరమైన ప్రసార సామర్థ్యం కోసం కాంట్రాక్టు చేసుకోవాలి. రాష్ట్రంలో పంపిణీకి అవసరమైన సబ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాలి. వీటిలో ఏది జరగకపోయినా సరఫరా చేయటానికి వీలుండదు. అదాని ప్రాజెక్టు వాణిజ్యపరంగా ఉత్పత్తిని ప్రారంభించే తేదీ (సిఒడి) నుండి లభ్యమయ్యే విద్యుత్‌ను తీసుకునేలా డిస్కాములు చూడాలని పవర్ సప్లై అగ్రిమెంట్ (పిఎస్ఎ-ఆర్టికల్ 3.1.1)లో పేర్కొన్నారు. అదేవిధంగా, డిస్కాములు సిఒడి నుండి రాష్ట్ర సరిహద్దుల్లో పిజిసిఐఎల్, ఎపి ట్రాన్స్‌కో అనుసంధానం ఉన్న చోటు నుండి రాష్ట్రంలోకి ఆ విద్యుత్ సరఫరా జరిగేట్లు చూడాలి. ఈ ఏర్పాట్లు ముందుగానే ప్రారంభించి, సిఒడి నాటికి పనిచేసేలా ఉండాలి. ఈ విద్యుత్ ప్రసారం, పంపిణీకి డిస్కాములు తాము చేయించాల్సిన ఏర్పాట్లు చేయించుకుంటే, అదాని ప్రాజెక్టు సకాలంలో సిఒడి సాధించలేకపోతే, ఆ ఏర్పాట్లు ఆ ప్రాజెక్టు ఉత్పత్తి ప్రారంభించే వరకు నిరుపయోగంగా ఉంటాయి. అయినా, ప్రసార, పంపిణీకి కాంట్రాక్టు చేసిన మేరకు చార్జీలను డిస్కాములు చెల్లించాలి. అదేవిధంగా, అదాని ప్రాజెక్టు అంగీకరించిన 28 శాతం కెపాసిటీ యుటిలైజేషన్ ఫ్యాక్టర్ (సియుఎఫ్-ఉత్పత్తి సామర్థ్యం వినియోగం) కన్నా తక్కువగా ఉత్పత్తి చేసినా, ఉత్పత్తి తగ్గిన మేరకు ప్రసార, పంపిణీ సామర్థ్యాలలో ఉపయోగించుకోలేని సామర్థ్యానికి కూడా డిస్కాములు చార్జీలు చెల్లించుకోవాల్సి వస్తుంది. అందువల్ల, సిఒడి, ప్రసార, పంపిణీ సామర్థ్యాల లభ్యత ఒకేసారి జరగాలి. అదాని ప్రాజెక్టు నిర్ణీత గడువులో సిఒడిని సాధించలేకపోతే, డిస్కాములకు జరిమానా చెల్లించాలని షరతు విధించలేదు. సెకికి, అదానికి మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పిపిఎ) నిబంధనల ప్రకారం సిఒడి సాధించేందుకు సెకి డిస్కాములకు తెలియజేస్తూ గడువును పొడిగించవచ్చునని పిఎస్ఎలో (ఆర్టికల్ 2.1.4) పేర్కొన్నారు. అంటే, అదాని ప్రాజెక్టు సిఒడి సాధించే వరకు డిస్కాములు విద్యుత్ సరఫరా కోసం ఎదురు చూడాల్సిందే. నష్టపోవాల్సిందే. 7000 మె.వా. కొనుగోలుకు సెకితో చేసుకున్న ఒప్పందం రాష్ట్ర అవసరాలను తీర్చే విధంగా గాక, అదాని నెలకొల్పే ప్రాజెక్టుల సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు వీలు కల్పించే రీతిలోనే ఉంది. కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) జారీ చేసిన జిఎన్ఎ రెగ్యులేషన్లు అమలులోకి వచ్చాక 100 శాతం ఐఎస్‌టిఎస్ చార్జీల మినహాయింపు సాధ్యం కాకపోవచ్చునని డిస్కాములు ఆందోళన చెందుతున్నట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, ఈ అంశాన్ని దక్షిణాది విద్యుత్ రెగ్యులేటర్ల వేదిక (ఎసిఆర్ఎఫ్) సమావేశంలో చర్చించి, దానిపై ఒక వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేసినట్లు గత ఆగస్టు 13న ఎపిఈఆర్‌సి రాష్ట్ర ప్రభుత్వానికి, మూడు డిస్కాంలకు రాసిన లేఖలో పేర్కొంది. జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జిఎన్ఎ) రెగ్యులేషన్ల ప్రకారం సాధ్యమయ్యే వాటిలో నూరు శాతం మినహాయింపు ఒకటని కమిటీ పేర్కొంది. అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలకు (ఐఎస్‌టిఎస్) నూరు శాతం మినహాయింపు పొందటానికి సెకి బాధ్యత తీసుకొనకపోతే, ఈ మినహాయింపు పొందేందుకు రాష్ట్ర గ్రామీణ వ్యవసాయ విద్యుత్ పంపిణీ కంపెనీ దరఖాస్తు చేసుకోవచ్చునని ఎపిఈఆర్‌సి (ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్) ఆ లేఖలో తనంత తాను సలహా ఇచ్చింది. పిఎస్ఎకి ఎపిఈఆర్‌సి గత ఏప్రిల్ 20న ఆమోదం తెలిపింది. జిఎన్ఎ రెగ్యులేషన్లు అంతకన్నా చాలా కాలం క్రితమే అమలులోకి వచ్చాయి. ఈ అంశాన్ని పరిశీలించ కుండానే, మినహాయింపు పొందా ల్సిన బాధ్యత ఎవరిదనే దానిపై స్పష్టత లేకుండానే ఎపిఈఆర్‌సి పిఎస్ఎకి ఆమోదం తెలిపి, ఆ తరువాత నాలుగు నెలలకు ఇలా ఉచిత సలహా ఇచ్చింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## కొలువుదీరిన 'మహా' ప్రభుత్వం

మహాయుతి ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా ఫడ్నవీస్.. ఉప ముఖ్యమంత్రులుగా ఏక్ నాథ్ శిండే, అజిత్ పవార్ లు ప్రమాణస్వీకారం చేశారు. దక్షిణ ముంబైలోని ఆజాద్ మైదాన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్రమంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. వాస్తవానికి నవంబర్ 23న వెలువడిన మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాత సీఎం ఎవరనే విషయంపై తీవ్ర ప్రతిష్టంభన ఏర్పడిన సంగతి తెలిసిందే. ఏక్ నాథ్ శిండే అని ఒకరు అంటే.. ఫడ్నవీస్ అని మరొకరు అన్నారు. త కాగా.. గత నెలలో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (శిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీలతో కూడిన మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... బీజేపీ 132 స్థానాలు గెలుచుకోగా.. శివసేన (శిండే) - 57, ఎన్సీపీ (ఏపీ) - 41 స్థానాల్లో విజయం సాధించింది. ఇక ప్రతిపక్ష మహావికాస్ అఘాడీ కూటమి 51 స్థానాలతో సరిపెట్టుకున్న పరిస్థితి! ఇందులో భాగంగా... కాంగ్రెస్ 16, శివసేన (యూబీటీ) 20, ఎన్సీపీ (శరద్ పవార్) 10 స్థానాల్లో గెలుపొందాయి.

## "పిల్లల ఏడుపే ఎర"

దాడులు ఆపేస్తామని చెబుతున్నప్పటికీ.. గాజా ప్రజల కంటే తమకు తమ పట్టింపులే ఎక్కువన్నట్లుగా హమాస్ ముందుకుపోతుందని అంటున్నారు. ఈ సమయంలో... యూరో-మిడ్ హ్యూమన్ రైట్స్ మానిటర్ మహా హుస్సేనీ సంచలన ఆరోపణలు చేశారు. ఇందులో భాగంగా... గాజాపై ఇజ్రాయెల్ ప్రయోగిస్తున్న డ్రోన్ల నుంచి చిన్నపిల్లల ఏడుపు శబ్ధాలు వినిపిస్తున్నాయని.. పాలస్తీనీయులను బయటకు రప్పించి, దాడులు చేయడం కోసమే ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారు ఆరోపించారు. తాజాగా అంతర్జాతీయ మీడియాతో మాట్లాడిన ఆమె... ఈ స్థాయిలో ఇజ్రాయెల్ ప్లాన్ చేసి పాలస్తీనీయులను చంపుతుందని అన్నారు. ఈ సందర్భంగా... ఇజ్రాయెల్ కు చెందిన డ్రోన్ల నుంచి వింత శబ్ధాలు వినిపిస్తున్నాని తమకు ఏప్రిల్ లోనే సమాచారం అందిందని.. వాటిలో నుంచి చిన్న పిల్లల ఏడుపు, మహిళల ఆర్థనాదాల శబ్ధాలు వంటివి వినిపిస్తున్నాయని కొంతమంది చెప్పారని.. దీంతో తాను నుసెరాయిత్ లో పర్యటించి సాక్ష్యాధారాలతో తెలుసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ప్రధానంగా శిబిరాల వద్ద ఈ తరహా శబ్ధాలు వినిపిస్తున్నారని.. దీంతో లోపల ఉన్నవారు బయటకు రాగానే వారిపై దాడులకు పాల్పడుతున్నారని హుస్సేనీ ఆరోపించారు. ఈ ఆరుపులు, ఏడుపులు విని బయటకు వచ్చిన చాలా మంది గాయపడినట్లు ఆమె తెలిపారు.

## సీఐడీ దూకుడు

ఆయన ఫిర్యాదులో ఉందని చెబుతున్నారు. ఇలా కాకినాడ పోర్టుతో పాటు సెజ్ లోని 2,609 కోట్ల రూపాయల వాటాను వైసీపీ నేతలు తీసుకోవాలని చూశారంటూ కేవీ రావు చేసిన ఫిర్యాదు మీద సీఐడీ కేసు నమోదు చేసింది అని అంటున్నారు. ఈ మొత్తం వ్యవహారంలో వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి ఉన్నారని కూడా ఆ ఫిర్యాదులో కేవీ రావు ఆరోపించారు. తన కుటుంబం మీద తన మీద అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని చెప్పి నాటి వైసీపీ నేతలు, ప్రభుత్వ పెద్దలు ఈ విధంగా తన వాటాలను అక్రమంగా రాయించుకున్నారు అని కేవీ రావు పేర్కొన్నారు. దీంతో కాకినాడ సీ పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ లో 2,500 కోట్ల విలువైన వాటాలను కేవలం 494 కోట్ల రూపాయలకు, అలాగే సెజ్ లోని 1109 కోట్ల రూపాయల విలువైన వాటాలను వాటాలను బలవంతంగా అరబిందోకు రాయించుకున్నారని కేవీ రావు ఫిర్యాదులో ఉందని చెబుతున్నారు. దీంతో మొత్తం నిందితుల మీద నేర పూరిత బెదిరింపు (ఐపీసీ 508), బెదిరింపు (ఐపీసీ 384), మోసం (ఐపీసీ 420), నెరానికి ప్రేరేపించడం (ఐపీసీ 109), ఫోర్జరీ (ఐపీసీ 467), నేరపూరిత కుట్ర (120బీ), వ్యవస్థీకృత నేరం ( ఐపీసీ 111) ల కింద అభియోగాలతో సీఐడీ కేసు నమోదు చేసింది. ఇక వైఎస్ జగన్ కి వరుసకు సోదరుడు అయిన విక్రాంత్ రెడ్డి, అలాగే వైసీపీ ఎంపీ వి విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడు సోదరుడు, అరబిందో సంస్థ ప్రతినిధి పి శరత్ చంద్రారెడ్డి, పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం, ఎల్ ఎల్ పీ ఆడిట్ సంస్థలు, అరబిందో రియాలిటీ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, దాని డైరెక్టర్లు ఇతరులను ఈ కేసులో సీఐడీ నిందితులుగా చేర్చింది. ఇక ఈ కేసులో కేవీ రావు అనేక ఫిర్యాదులు చేశారని అంటున్నారు. జగన్ సీఎం అయ్యాక పోర్టుకు సహకారం ఏ విధంగానూ లేకుండా పోయిందని కూడా పేర్కొన్నారు. కాకినాడ సీ పోర్టు లిమిటెడ్ 2014 నుంచి 2019 మధ్యలో భారీగానే ప్రతీ ఏటా లాభాలు గడించిందని కూడా వెల్లడించారు. ప్రతీ ఏటా 421 కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా లాభాలు వచ్చేవని కూడా పేర్కొన్నారు. 2019-2020 నాటికి 240 కోట్ల రూపాయల నగదు నిల్వలు కూడా ఉండేవని కూడా తెలియచేశారు. అదే విధంగా కాకినాడ సెజ్ కి 8,320 ఎకరాల భూములు కూడా పొన్నాడ, మూలపేట, రమణక్కపేటలలో ఉన్నాయని కూడా తెలిపారు. కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని దాదాపుగా 3600 కోట్ల రూపాయాల్ విలువైన వాటాలను కేవీ రావు నుంచి గత ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాక్కున్నారు అని ఆయన ఫిర్యాదు మేరకు సీఐడీ అధికారులు దీని మీద కేసు నమోదు చేసింది. దీంతో విజయసాయితో పాటు ఆయన అల్లుడు శరత్ చంద్రారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డిపై లుక్ ఔట్ సర్క్యులర్ జారీ చేశారు. భయపెట్టి అత్యధిక శాతం షేర్లను అరబిందో సంస్థ పరం చేశారనేది వీరిపై ప్రధాన అభియోగంగా ఉంది. మరో వైపు ఈ కేసులో వైసీపీ అధినాయకత్వం మీదనే నేరుగా కేసు నమోదు చేయాలని ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ లో ఏ1 గా ఉండాల్సింది విక్రాంత్ రెడ్డి కాదని మొత్తం వ్యవహారం అంతా వైసీపీ అధినాయకత్వం కనుసన్నలలోనే జరిగాయని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. మొత్తం మీద ఈ కేసు అయితే ఏపీ రాజకీయాల్లో దుమారమే రేపుతోంది.

## వంచాల్సిందే

విడతలో పూర్తికాలం పాటు ముఖ్యమంత్రిగా పని చేశారు. రెండో విడతలో అయిదు రోజులు మాత్రమే ఈ హెూదాలో కొనసాగారు. ఇప్పుడు మూడోసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించారు. మహాయుటి కూటమి నేతలు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. ముంబై ఆజాద్ మైదాన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. " ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల ముఖ్యమంత్రులు యోగి ఆదిత్యనాథ్ (ఉత్తరప్రదేశ్), భజన్ లాల్ శర్మ (రాజస్థాన్), మోహన్ యాదవ్ (మధ్యప్రదేశ్), విష్ణు దేవ్ సాయ్ (ఛత్తీస్‌గఢ్), ప్రమోద్ సావంత్ (గోవా), హిమంత బిశ్వ శర్మ (అస్సాం), మోహన్ చరణ్ మాఝీ (ఒడిశా), భూపేంద్ర పటేల్ (గుజరాత్), చంద్రబాబు నాయుడు (ఏపీ), నితీష్ కుమార్ (బిహార్), పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే దేవేంద్ర ఫడ్నవిస్‌ను తొలుత గవర్నర్ పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. అనంతరం ఫడ్నవిస్ నేరుగా మోదీ వద్దకు వెళ్లారు. శిరస్సు వంచి పాదనమస్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించారు మోదీ. చిరునవ్వుతో భుజం తట్టారు. ఈ కార్యక్రమానికి బాలీవుడ్ తరలివచ్చింది. స్టార్ హీరోలు, దర్శకులు, నిర్మాతలు, టెక్నీషియన్లు, దేశీయ దిగ్గజ పారిశ్రామికవేత్తలు ఆహ్వానితుల జాబితాలో ఉన్నారు. షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్, రణ్‌బీర్ కపూర్, రణ్‌వీర్ సింగ్, సంజయ్ దత్, రష్మిక మందన్న, శ్రద్ధ కపూర్.. ఇలా పలువురు బాలీవుడ్ సెలెబ్రిటీలు తళుక్కుమంటూ మెరిశారు. " %-%రెండున్నరేళ్లు%-%: మెలిక పెట్టిన షిండే" షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ పరస్పరం ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆలింగనం చేసుకున్నారు. సంజయ్ దత్ పక్కనే కూర్చున్నారు సల్మాన్ ఖాన్. టీమిండియా మాజీ కెప్టెన్ సచిన్ టెండుల్కర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముఖేష్ అంబానీ సహా పలువురు పారిశ్రామికవేత్తలు ప్రమాణ స్వీకారోత్సవంలో కనిపించారు.

## అద్భుత స్పందన

ఊహించిన దానికంటే అద్భుతమైన స్పందన ప్రజల నుండి ముఖ్యంగా మహిళల నుంచి వచ్చింది. అనకాపల్లిలో దీపం 2 పథకం లబ్దిదారుని ఇంటికి వెళ్ళిన మంత్రి ఇక ఇదే విషయాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు వెల్లడించారు.ఈ రోజు అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామం రామాలయం వీధిలో దీపం-2 పథకం క్రింద అనకాపల్లి శాసనసభ్యలు కొనతాల రామకృష్ణతో కలిసి ఆయన నేరుగా లబ్ధిదారుడైన కందులా ఈశ్వర్ రావు గృహానికి వెళ్లి గ్యాస్ స్టవ్ వెలిగించి టీ చేసి ఇచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి టి త్రాగానన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం గతంలో గ్యాస్ స్టవ్ లేని సమయంలో కట్టెలు తెచ్చి, ఆరబెట్టి, ఇలా ఎన్నో కస్టాలు పడేవారమని చెప్పినట్లు ఆయన తెలిపారు. నేడు ఫోన్ చేస్తే ఇంటికే గ్యాస్ వస్తుందన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని హామీలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు గా 1 కోటి 55 ఏబై ఐదు లక్షల గ్యాస్ కనెక్ష న్లు ఉన్నాయన్నారు. దీపం సబ్సిడీ నలభై గంటల్లోనే లబ్ధిదారుల ఖాతాలో అందులో 81 లక్షల దీపం -2 పథకం క్రింద ఉచిత గ్యాస్ సిలిండర్లు బుక్ చేసకున్నారు ఆని తెలిపారు.ప్రతి ఇంటికి దీపం -2 పథకం క్రింద సంత్సరనికి 3 సిలిండర్ల చొప్పున ప్రతి ఒక్క సిలిండరకు 850 రూపాయలు సబ్సిడీ 48 గంటల్లోనే లబ్ధిదారుల ఖాతాలో పడే విదంగా ఏర్పాట్లు చేసామని అన్నారు. చాలా పారదర్శకంగా పథకాల అమలు అలాగే అనకాపల్లి జిల్లాలో 2 లక్షల 20 వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని అందులో 1 లక్ష 75 వేల మంది బుక్ చేసుకున్నారు ఆని, ఈ పథకం చాలా పారదర్శకంగా ఎటువంటి అవినీతి, ఆలసత్వం లేకుండా అమలు చేస్తున్నామన్నారు.సంత్సరానికి 2 వేల 8 వందల 40 కోట్ల రూపాయలు సూపర్ 6 లో భాగంగా ఈ పథకానికి ఇస్తున్నాము అన్నారు. దీపం పథకానికి నిబంధనలు ఇవే ప్రభుత్వం నుంచి మూడే నిబంధనలు పెట్టామని, అందులో ఒకటి గ్యాస్ కనెక్షన్ కలిగి ఉండాలి. రెండు ఆధార్, మూడు రైస్ కార్డు ఉండాలి అన్నారు. పై మూడు ఉండి దీపం పథకం రాకపోతే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి పిర్యాదు చెయ్యాలని వెంటనే అధికారులు స్పందిస్తారన్నారు. జిల్లా స్థాయిలో అయితే కలెక్టర్,జాయింట్ కలెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపారు.

## టీడీపీలోకి ఆళ్ల నానీ !

జరిగాయా.. లేదా, అనే సంగతి కాసేపు పక్కనపెడితే.. మాజీ మంత్రి ఆళ్ల నాని పేరు గత కొన్ని రోజులుగా ఎక్కువగా వినిపిస్తుంది. అయితే.. ఆళ్ల నాని టీడీపీలో చేరే విషయంపై స్థానిక నేతల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు. ప్రధానంగా ఆళ్ల నాటి టీడీపీలో చేరికపై ఏలూరు టీడీపీ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ విషయంపై చంద్రబాబును కలిసి తన అభిప్రాయం వెల్లడించారని అంటున్నారు. ఇందులో భాగంగా... ఆళ్ల నానీని పార్టీలో చేర్చుకునే విషయంలో మరోసారి ఆలోచించాలని.. నానీ వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏలూరులో టీడీపీ శ్రేణులను విపరీతంగా వేధించారని.. పలువురిపై అక్రమ కేసులు పెట్టించారని.. వారు ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని.. చంద్రబాబు వద్ద చెప్పినట్లు తెలుస్తోంది. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆళ్ల నాని.. టీడీపీ కార్యకర్తల ఇళ్లను సైతం కూలగొట్టించిన ఘటనలు ఉన్నాయని, ఆయన పార్టీలోకి రావడం వల్ల కొత్తగా ఒరిగే ప్రయోజనం ఏమీ లేదని.. ఈ విషయంపై పునరాలోచన చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబుకు రాధాకృష్ణ తెలిపారని అంటున్నారు. అయితే... రాధాకృష్ణ చెప్పిన విషయాలపై స్పందించిన చంద్రబాబు... మీరు చెప్పిన విషయాలన్నీ పూర్తిగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో... పార్టీ బలోపేతం కోసం తీసుకునే నిర్ణయాలు ఎలాంటి వైనా సహకరించాలని చంద్రబాబు తనదైన శైలిలో స్పందించారని అంటున్నారు. దీంతో... మాజీ మంత్రి, ఆళ్ల నాని టీడీపీలో చేరికపై చంద్రబాబు తుది నిర్ణయం ఏమిటనేది ఆసక్తిగా మారుతోంది.

## కూటమి కార్యకర్త పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలంలోని చెల్లూరు గ్రామంలో శుక్రవారం విడుదలైన పుష్ప 2 సినిమా సందర్భంగా కొందరు వ్యక్తులు ప్లెక్సీలు వేయించారు. ఆ ఫ్లెక్సీలో జగన్ ఫోటో ఉండడంతో ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉన్న కారణంగా ఆ ఫ్లెక్సీలను తొలగించాలని కూటమి నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని స్థానిక పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేయగా ఆ సమయంలో మాట్లాడుతుండగా కరెంటు పోవడంతో అక్కడే ఉన్న కూటమి కార్యకర్త అయినటువంటి చంద్రు వీర్రాజు పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయగా తీవ్రంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వీర్రాజుని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్సై పి బుజ్జి బాబు తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నామన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు





**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్థానిక కైలాస భూమి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా అభివృద్ధి లేక అంత్యక్రియలకు సరైన సౌకర్యాలు లేక కైలాస భూమిలో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని పూర్తి స్థాయిలో కైలాస భూమిని అభివృద్ధి చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నంబూరి రెడ్డియ్య ,కంఠంశెట్టి శ్రీనివాస్,బూసి జయలక్ష్మి భాస్కరరావు,వాసంశెట్టి సత్యనారాయణ,తమ్మన సాయి ప్రసాద్,సాదా శ్రీను,పినిపే ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అన్నంతపని చేసిన షర్మిల

తెచ్చి ట్రయల్ కూడా యూఎస్ లో మొదలుపెట్టబోతున్నారని అన్నారు. ఇంతపెద్ద డీల్ మన రాష్ట్రంలో 2021లోనే జరిగితే మన రాష్ట్రమో, మన దేశమో ఎందుకు బయట పెట్టదు అని ప్రశ్నించిన షర్మిల... మన దేశంలో దర్యాప్తు సంస్థలు లేవా అని ప్రశ్నించారు. 2021లోనే ఇప్పటి మంత్రి పయ్యావుల కేశవ్ ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటిషన్ వేశారని గుర్తు చేశారు. అయినప్పటికీ ఇప్పటికీ ఎందుకు చర్యలు లేవని ఆమె ప్రశ్నించారు. పక్క రాష్ట్రంలో రూ.1.99 పైసలకే ఇదే పవర్ సప్లై డీల్ చేసుకుంటే.. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం అప్పటి ముఖ్యమంత్రి జగన్ మాత్రం రూ.2.49 పైసలకు ఒప్పందం కుదుర్చుకున్నారని.. అంటే ఏభై పైసలు ఎక్కువకు చేసుకున్నారని.. అది కూడా 25 ఏళ్లకు ఒకటే లాకిన్ అని.. వ్యాఖ్యానించారు. దీనిపై సర్కార్ ఏ విధంగా స్పందిస్తుందనేది చూడాలి!

## అమరావతికి మరో ప్రతిష్ఠాత్మక సంస్థ !

నిలిచిన పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. ప్రపంచ బ్యాంకు నుంచి అమరావతికి రుణం ఈ నెల చివరి వారంలో అధికారికంగా ఆమోదం పొందనుంది. అదే విధంగా ఇప్పటికే కేంద్రం అమరావతి నుంచి కొత్త రైల్వే లైన్ కు ఆమోదం తెలుపుతూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కొన్ని ప్రఖ్యాత సంస్థలు అమరావతిలో నెలకొల్పేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా అమరావతి రాజధాని ప్రాంతంలో క్యాంపస్ ఏర్పాటుకు బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్) ఆసక్తి వ్యక్తం చేసింది. " బిట్స్ పిలానీలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య" 50 ఎకరాల్లో ఏర్పాటు అమరావతిలో క్యాంపస్ కోసం సీఆర్డీఏ అధికారులతో కలిసి భూములను బిట్స్ ప్రతినిధులు పరిశీలించారు. అమరావతి పరిధిలోని కురగల్లు, వెంకటాయపాలెంలోని స్థలాలను పరిశీలన చేసిన బిట్స్ ప్రతినిధులు సీఆర్డీఏ అధికారులతో చర్చలు చేసారు. రాజస్థాన్‌లోని పిలానీలో ఉన్న బిట్స్ విద్యాలయానికి ఇప్పటికే గోవా, హైదరాబాద్, దుబాయ్‌లలో క్యాంపస్‌లు ఉండగా, తాజాగా ఏపీ రాజధానిలోనూ క్యాంపస్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. అమరావతిలో 50 ఎకరాల విస్తీర్ణం లో తమ క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో బిట్స్ ఉంది. అధికారిక నిర్ణయం ప్రస్తుతం ఎస్ఆర్ఎం కొనసాగు తున్న ప్రాంతంలో తమ క్యాంపస్ ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, స్థలం పరిశీలించిన బిట్స్ ప్రతినిధులు సీఆర్డీఏ తో చర్చల సారాంశాన్ని తమ యాజమాన్యంకు వివరిస్తా మని వెల్లడించారు. ఆ తరువాత అమరావతిలో క్యాంపస్ ఏర్పాటు పై బిట్స్ యాజమాన్యం తుది ప్రకటన చేసే అవకాశం ఉంది.

## జగన్ కీలక వ్యాఖ్యలు!

చేశామని జగన్ తెలిపారు. బడ్జెట్ తో పాటు ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామో సంక్షేమ కేలండర్ ను విడుదల చేశామని.. ఆ కేలండర్ ప్రకారం లబ్దిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని.. కేవలం వైసీపీలో మాత్రమే ఇలా జరిగిందని తెలిపారు. ఈ రకంగా మంచి చేసినా ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని.. అందుకు కారణాలు ఏవైనప్పటికీ, వాటిని పక్కనపెడితే.. మనకు గత ఎన్నికల్లో 50% ఓటు షేర్ వస్తే, ఈసారి 40 శాతం వచ్చిందని తెలిపారు. తన దగ్గరకు వచ్చిన ఎమ్మెల్యే, ఇన్ ఛార్జ్ లు... మీ దగ్గర అతీ మంచితనం, అతి నిజాయితీ ఈ రెండూ మనకు సమస్యలు అని అంటున్నారని.. కానీ, రేపు మరలా మనం ఈ గుణాలతోనే అధికారంలోకి వస్తామని.. ఆరు నెలల కూటమి పాలనలో టీడీపీ కార్యకర్తలెవరు ఏ ఇంటికీ గర్వంగా వెళ్లలేని పరిస్థితి అని.. మనం వెళ్తే ఇప్పటికీ చిక్కటి చిరునవ్వుతో స్వాగతం పలుకుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ లు, సూపర్ సెవెన్ లు మోసాలన్న విషయం ఇప్పటికే తేటతెల్లమైందని.. స్కూల్లో ఇంగ్లిష్ మీడియం లేదు, నాడూ-నేడు లేదు, 8వ తరగతి పిల్లల చేతుల్లో ట్యాబ్ లు గాలికి పోయిన పరిస్థితి, ఒక్కమాటలో చెప్పాలంటే ప్రభుత్వ పాఠశాలలన్నీ తిరోగమనంలోకి వెళ్లిపోయాయని జగన్ పేర్కొన్నారు. ఈ సమయంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని.. తన జిల్లాల పర్యటన కార్యక్రమం సంక్రాంతి తర్వాత జనవరి మూడో వారం నుంచి ప్రారంభం అవుతుందని.. అక్కడే నిద్ర చేస్తానని.. ప్రతీ బుధవారం, గురువారం ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు రోజులు అక్కడే ఉంటానని జగన్ తెలిపారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ డిసెంబర్/6/2024




www.viswamvoice.com

## ఏకకాలంలో 1,582 పాఠశాలలో

# మెగా పేరెంట్-టీచర్ మీట్





**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం డిసెంబర్ 5: విద్యా ప్రమాణాల మెరుగుదలకు మెగా పేరెంట్- టీచర్ మీట్ ఏకకాలంలో ఈ నెల ఏడో తేదీ జిల్లా అంతట1,582 పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. గురువారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ అమరావతి నుండి 26 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ మెగా సమావేశాల సన్నద్ధత విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం భాగస్వా మ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకే రోజున మెగా పేరెంట్ - టీచర్ సమావేశాలు నిర్వహించమన్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, సంబంధిత పాఠశాలల్లో చదివిన ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు స్థల దాతలు పెద్ద ఎత్తున ఈ కార్య క్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షించే విధంగా ప్రైవేటు పాఠశాలల కంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా ఈ మెగా పేరెంట్- టీచర్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా జిల్లాలో ఈ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యా ప్రమాణాలను పెద్ద ఎత్తున మెరుగు పర్చాలనే లక్ష్యంతో మౌలిక వసతులు విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇచ్చే కార్యక్రమాన్ని వినూత్నంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. స్టార్ రేటింగ్ విధానాన్ని ప్రతి పాఠశాలలో అమలు పరుస్తామని, ప్రతి పాఠశాలకు తొలుత ప్రకటించిన స్టార్ రేటింగ్ క్రమంగా వృద్ధి అయ్యే విధంగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను మెరుగు పరుస్తూ గరిష్టంగా 5 స్టార్ రేటింగ్ లోకి అన్ని ప్రభుత్వ పాఠశాలలను తీసుకు వెళ్లేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మెగా పేరెంట్ - టీచర్ మీట్ షెడ్యూల్ ప్రకారం ఈ నెల 7వ తేదీన ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం1:00 గంట వరకు నిర్వహించాలన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సర్పంచులు తదితర ప్రజాప్ర తినిధులు తమ తమ దగ్గరలో ఉన్న పాఠశా లలో పాల్గొంటారన్నారు. విద్యార్థుల సృజనాత్మకతకు అనుగుణంగా తయారు చేయబడిన ప్రత్యేక ఆహ్వాన పత్రాలతో పేరేంట్, టీచర్లను అహ్వానించడం జరుగుతుందన్నారు. అహ్లాదకరమైన వాతావరణంలో చదువుల పండుగ తరహాలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా కేవలం తల్లి దండ్రులు, విద్యార్థులతో మాత్రమే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తార న్నారు. సాధారణ ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో వినూత్నంగా రూపొంచించబడిన స్నేహపూర్వకమైన హెూటెస్టిక్ ప్రోగ్రెస్ కార్డులతో తరగతి ఉపాధ్యా యులు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని విషయాలను తల్లిదండ్రులకు వివరిస్తూ వారితో వివరణాత్మకమైన చర్చలు జరుపుతారన్నారు. తల్లి దండ్రులకు వినోదాత్మక పోటీలు నిర్వహించాల న్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎస్ఎంసి సభ్యులు, ప్రజాప్రతినిధులతో బహిరంగ సమావేశాలు జరుగుతాయన్నారు. ప్రధానోపాధ్యా యులు పాఠశాల ప్రగతి వివేచికను చదవడం తోపాటు పాఠశాల మౌలిక వసతులు, విద్యా ఫలితాల ఆధారంగా స్టార్ రేటింగ్ వివరాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం తల్లిదండ్రుల అభిప్రాయాలు, సూచనలను సేకరించేందుకు ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. పాఠశాల విద్యా ర్థులకు ఆరోగ్య భవిష్యత్తు ఆసక్తి ప్రణాళికతో రూపొందించిన సమగ్ర ప్రగతి పత్రం (హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు) రూపొందించడం జరిగిందని, వాటిని కూడా ఈ సందర్భంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ హెూలిస్టిక్ కార్డులలో విద్యార్థి యొక్క మార్కులు ఆరోగ్య వివరాలు మానసిక శారీరక అంశాలు, హాజరు, ఆసక్తి సామర్థ్యాలు , సవాళ్లు కావలసిన సహకారాలు, గమ్యాలు, లక్ష్యాలు ఎలా చేరుకుంటారో నమోదు చేయడం ఆరు సబ్జెక్టు లలో గ్రేడింగ్ విలువలు, భావవ్యక్తీకరణ, సాంస్కృతిక విద్య, కంప్యూటర్, వృత్తి క్రీడలు, యోగా ప్రతిభ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు తార్కిక, ఎన్సిసి ఎన్ ఎస్ ఎస్ గ్రేడ్లు క్రీడలు కళారూపాలు ప్రదర్శన రాష్ట్ర స్థాయి గుర్తింపులలో ఒకటి నుండి ఐదు తరగతులకు ఐదు గ్రేడులు, ఆరు నుండి పది తరగతులకు 8 గ్రేడులు గా విభజిస్తారన్నారు. ఈ కార్డులో విద్యార్థి యొక్క సమగ్ర సమాచారం భవిష్యత్ ప్రణాళిక అంశాలు నమోదు చేస్తారన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఈ కార్డు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. సమావేశం ముగిసిన తదుపరి కార్యక్రమంలో పాల్గొన్న వారందిరికీ పాఠశాల ఆవరణలోనే ఆరోజు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరానికి ఐటిఐ కళాశాల మంజూరు : ఫలించిన ఎమ్మెల్యే బత్తుల కృషి

### ఆనందం వ్యక్తం చేసిన ప్రజలు, విద్యార్థుల తల్లితండ్రులు



**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజవర్గానికి ఐటఐ కళాశాల మంజూరు అయింది. ఈ మేరకు ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉత్తర్వులు జారీ చేసారు. దీనికి సంబందించిన అధికారులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ని కలిసి వివరాలను వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సాధించడానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషి చేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశంలో సైతం డిగ్రీ, ఇంటర్, ఐటిఐ కళాశాల మంజూరు చేయాలనీ చంద్రబాబుని,నారా లోకేష్ లను కలిసి మాట్లాడిన విషయం తెలిసిందే..ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కృషి ఫలించి నియోజకవర్గానికి ఒక ఐటిఐ కాలేజ్ శాంక్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన మంత్రి నారా లోకేష్ దీనిపై నియోజకవర్గ ప్రజలు,విద్యార్థుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేసారు.

## జనవరి 5న చలో విజయవాడ హిందూ శంఖారావం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** హిందూ సంస్కృతి, దేవాలయాల పరిరక్షణకు హిందూ శంఖారావం పేరుతో చలో విజయవాడకు విశ్వ హిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ శాఖ పిలుపును ఇచ్చింది. 2025 జనవరి 5 వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడ కేసరిపల్లి గన్నవరం విమానాశ్రయం సమీపంలోని లైలా గ్రీన్ మెడోస్ ప్రాంతంలో నిర్వహించే బహిరంగ సభకు హిందూ బంధువులు అందరూ లక్షలాదిగా తరలి రావాలని విశ్వం హిందూ పరిషత్తు ఆహ్వానం పలికింది. ఈ మేరకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరం సిబ్బంది వీధి రామాలయంలో విశ్వ హిందూ పరిషత్తు ఆధ్వర్యంలో గురువారం హిందూ సమ్మేళనాన్ని నిర్వహించారు. జనవరి 5 తేదీ హైందవ శంఖారావం సభకు హిందువులు అందరూ హాజరు కావాలని విశ్వహిందూ పరిషత్తు పరివారం కోరింది. ముఖ్య అతిథి ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ... పూజ్య ధర్మాచార్యుల శుభాశీస్సులతో దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా హిందువుల మనోభావాలను, సమస్యలను అర్థం చేసుకొని ప్రభుత్వాలు వెంటనే స్పందించాలన్న లక్ష్యంతో “హైందవ శంఖారావం” భారీ బహిరగ సభను నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి, సమాజ సంరక్షణ కోసం జరుగుతున్న సమర శంఖారావానికి ప్రతీ ఒక్కరూ మద్దతు పలకాలని ఆయన కోరారు. హిందూ దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కలిగించేలోగా దేవాలయాల నిర్వహణలో చేయాల్సిన విశ్వ హిందూ పరిషత్తు అభిలషణీయ సంస్కరణల గురించి ఆయన వివరించారు. దేవాదాయ ధర్మదాయ శాఖలో, దేవాలయాల్లో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలి, దేవాలయాలు అన్నింటిలోనూ పూజా, ప్రసాద కైంకర్యం సేవలన్నీ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించేలా చూడాలి. దీని ఉల్లంఘనలకు పాల్పడిన దోషులను శిక్షించాలి, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా హిందువులు మాత్రమే ఉండాలి, దేవాలయ ట్రస్టు బోర్డుల్లో రాజకీయ పార్టీలతో ప్రమేయంలేని హిందూ భక్తులు మాత్రమే ఉండాలి, దేవాలయాల నిర్వహణకు ధర్మాచార్యులు చేసిన నమూనా విధి విధానాలనే అమలు చేయాలి, దేవాలయాల పరిసరాల్లోని దుకాణాన్నీ హిందువులకు మాత్రమే కేటాయించాలి, దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి, ఇప్పటికే అన్యాక్రాంతమైన ఆస్తులను వెంటనే



స్వాధీనం చేసుకోవాలి, హిందూ సమాజం, హిందూ ఆలయాలపై కుట్రపూరితంగా దాడులు చేస్తున్న విధర్మీయులు, విద్రోహులను ప్రభుత్వ గుర్తించి అత్యంత కఠినంగా శిక్షించాలి, హిందూ దేవాలయాల భూముల్లో అన్యమత సంస్థలు అక్రమంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలి, దేవాలయాల ఆదాయాన్ని కేవలం హిందూ ధర్మ ప్రచారానికి, హిందూ సేవలకు మాత్రమే ఉపయోగించాలి, ప్రభుత్వ ప్రజా పరిపాలనా కార్యకలాపాలకు వినియోగించరాదని హైందవ శంఖారావం ప్రభుత్వాన్ని కోరుతున్నదని ముఖ్య అతిథి ఈశ్వర్ రెడ్డి సభికులకు వివరించారు. ఈ పది లక్ష్యాలతో కూడిన హిందూ శంఖారావంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంఖవరం జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకల కృష్ణ, ధర్మ ప్రచారకులు పడాల రాంబాబు, జట్లా లక్ష్మణరావు, గండి కొండలరావు, అదట్రా వరహాలబాబు, జగ్గంపేట, మండపం హిందూ బంధువులు పాల్గొన్నారు.

## శరవేగంగా సంక్రాంతికి

# రోడ్ల పనులు పూర్తి చేయాలి

### త్వరలో నూతన రోడ్ల నిర్మాణం : శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ




**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** రానున్న సంక్రాంతి నాటికి రాజానగరం నియోజకవర్గంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో శంకుస్థాపన చేసిన రోడ్లను త్వరగా పూర్తి చేయాలని రాజానగరం నియో జకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాజానగరం నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితిపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో బత్తుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రహదారులను పూర్తిగా విస్మరించిందని, దీంతో వాహనదారులు అనేక ఇక్కట్లు ఎదుర్కున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు సురక్షితమైన ప్రయాణానికి అనువైన భారీ రోడ్ల నిర్మాణాలను చేపట్టిందని, వాటిని సంక్రాంతికి పూర్తి చెయ్యాలన్న లక్ష్యంతో శరవేగంగా పనిచేస్తుందన్నారు . రోడ్ల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని స్పష్టం చేసారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని దీనికి కేంద్రప్రభుత్వం అన్ని విధాల పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీరాజ్, తదితరులశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతాధికారుల పనిఒత్తిడి తాళలేక

# విఆర్ఓ ఆత్మహత్యాయత్నం

### బాధితుడికి పలువురు సంఘనేతలు పరామర్శ




**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాలతో పనిఒత్తిడి తాళలేక కనుపూరు గ్రామరెవెన్యూ అధికారి సత్తిబాబు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గోకవరం ప్రభుత్వఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు బాధ్యత కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాజమహేంద్రవరం డివిజన్ నాయకులు, కోరుకొండ మండల వీఆర్వోలు బాధితుడిని ప్రమర్శించారు. బాధ్యత కుటుంబసభ్యులు మాట్లాడుతూ రెవెన్యూ ఉన్నతాధికారుల ఆదేశాలతో పనిఒత్తిడి ఎక్కువ అవ్వడంతో ఇటీవల మానసిక ఆందోళన గురి అయ్యాడని ఆవేదన వెళ్లబుచ్చారు. ఇటీవల బాధితుడు ఆరోగ్యం బాగోకపోవడంతో ఆసుపత్రిలో ఆరోగ్యపరీక్షలు చేయించుకుంటున్న సమయంలో మండల స్థాయిఅధికారి ఫోన్ చేయగా, ఆరోగ్యం బాగోకపోవడంతో ఆసుపత్రికి వచ్చాను చెప్పిన వినకుండా, ఆసుపత్రిలో ఉన్నట్టు సాక్ష్యంకోసం చరవాణి ద్వారా ఫోటోలు పెట్టమన్నాడని, ఫోటోలు పెట్టినట్లు వాపోయారు. అప్పటినుండి బాధితుడులో మరింత ఆందోళన పెరిగిందని, మానసిక ఆందోళన తట్టుకోలేక బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తీవ్ర మనోవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కోరుకొండ మండలంలో పలు గ్రామాల్లో పనిచేస్తున్న వీఆర్వో కూడా ఆ అధికారి నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు పలువురు వాపోయారు. ఆ అధికారి వ్యవహారశైలితో పాటు భాషా కూడా తీవ్ర అభ్యంతరంగా ఉందని పలువురు విఆర్వోలు తీవ్ర మనస్థాపం చెందుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల స్పందించి ఆ అధికారి వ్యవహారశైలి మారే విధంగా చర్యలు తీసుకుని, మండల విఆర్వోలుకు భరోసా కల్పించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివిజన్ అధ్యక్షులు ఏ శ్రీనివాస్, సూర్యనారాయణ,నాయుడు, పలు గ్రామాల వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరం ఎమ్మెల్సీ

# ఎన్నికలు ప్రశాంతం

### మొత్తం 90 శాతం ఓట్ల నమోదు





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలు సజావుగా జరిగాయి. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన 16 వ ఎన్నికల కేంద్రానికి మొత్తం 54 ఓటర్లను కేటాయించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు సజావుగా పూర్తైన ఈ బ్యాలట్ల ఓట్ల ఎన్నికల ప్రక్రియలో ఉదయం 11 గంటలకు అత్యధికంగా 31 మంది ఓటర్లు తమ ఓటును నమోదు చేసారు. 11.10 గంటలకు ఎన్నికల పరిశీలకులు హర్షవర్ధన్ ఓట్ల కేంద్రాన్ని పరిశీలించారు. ఓటింగు సరళిని పరిశీలించారు. ఓటర్లు అందరికీ ఓట్ల స్లిప్పులను పంపిణీ చేశారా, తాగునీటి సదుపాయం కల్పించారా లేదా అని ఇతరత్రా సౌకర్యాల ఏర్పాటు గురించి ఆరా తీసారు. ప్రతీ ఇంటికీ వెళ్ళి ప్రతీ ఓటరుకూ వారి ఓటర్ల స్లిప్పులను బిఎల్ఓలు నేరుగా అందించి, తిరిగి వారి నుంచి ధృవీకరణ పత్రాలను తీసుకున్నారని సహాయ ఎన్నికల అధికారి, శంఖవరం మండలం తాహసిల్దార్ ఎస్.పోతురాజు బదులిచ్చారు. సాయంత్రం ఓట్లేసే ప్రక్రియ ముగిసే నాలుగు గంటల సమయానికి మొత్తం 49 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. వీరిలో పురుష ఓటర్లు 41 మంది, మహిళా ఓటర్లు 8 మంది ఉన్నారు. మొత్తం 90 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. ఈ ఎన్నికల ప్రక్రియలో ఓటర్లకు ఉపయోగపడేలా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల రాజీవ్ కుమార్ నేతృత్వంలో ఎనిమిది మంది సిబ్బందితో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల అధికారి హర్షవర్ధన్ వెంట శంఖవరం మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి ఎస్.ఎస్.శర్మ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి.రేవతి ఉన్నారు. ఈ ఎన్నికలకు ప్రిసైడింగ్ ఆఫీరుగా పెద్దాపురం ఎంపీడీవో కార్యాలయం పరిపాలనాధికారి ఎం.సత్యనారాయణ మూర్తి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీరుగా శంఖవరం ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ డి.శశికుమార్, ఇతర పోలింగ్ అధికారులుగా బి.రాజేంద్ర కుమార్, ముత్యాల వరలక్ష్మి, మైక్రో అబ్జర్వర్ గా కాకినాడ ఎల్.ఐ.సి. డెవలప్ మెంట్ ఆఫీసర్ బి.సుధీర్ వ్యవహరించారు. ఎన్నికల హెల్ప్ డెస్క్ లో శంఖవరం వీఆర్వోలు తిరుమలనీడి సీతారాం, బందిలి సుబ్రహ్మణ్యం, కె.వీరలక్ష్మి, సుభాషిణి, కత్తిపూడి వీఆర్వో కోగూరి అన్నబాబు సేవలను అందించారు. ఎన్నికల కేంద్రం ప్రాంతం చుట్టూ 144 సెక్షన్ అమలు, శాంతి భద్రతల పరిరక్షణను అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్సై లాలం ప్రసాద్ నేతృత్వంలో 10 మంది పోలీసు సిబ్బంది చేపట్టారు. మొత్తం మీద ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గం శంఖవరం ఎన్నికల కేంద్రంలో ఓట్ల నమోదు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.



### శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబును అభినందించిన తేదేపా నాయకులు

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలానికి చెందిన టీడీపీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంతు గంగాధరరావు (పెదబాబు) రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అమరావతిలో ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గణపతి రాఘవులు, అరిగెల బలరామమూర్తి , రవణం రాము, నాగాబత్తుల సుబ్బారావు, దొమ్మేటి వెంకట రామారావు, గంటి సాయి తదితరులు పాల్గొన్నారు.




### అమలాపురంలో పుష్ప 2 విజయోత్సవ సంబరాలు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక వెంకటరమణ థియేటర్లో సినీ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 విజయవంతం ఆయన సందర్భంగా టౌన్ వైడ్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అధ్యక్షులు వర్రే శేష ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్‌తో పాటు ఇతర హీరో అభిమానులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

4



శుక్రవారం 6/డిసెంబర్/2024
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## వెంకటేశ్వర స్వామి ఉత్సవ కమిటీ ఖరారు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులను ఖరారు చేశారు. ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో వెంకటేశ్వర స్వామి ఉత్సవ కమిటీ సభ్యులుగా ఏడుగురిని నియమించారు. ముగ్గురు టిడిపి, ముగ్గురు జనసేన,బిజెపికి ఒకరు చొప్పున కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. జంగా అబ్బాయి వెంకన్న,దున్నాల వెంకట స్వామి నాయుడు, తిక్కిరెడ్డి నేతాజీ, మోకా వెంకట సుబ్బారావు, గన్నవరపు సూర్య భాస్కరరావు, గోకరకండ లక్ష్మణరావు, కుంచే వెంకన్న బాబులను ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమించనున్నారు. ఆలయ కమిటీ తాత్కాలిక చైర్మన్ గా ఉన్న జంగా అబ్బాయి వెంకన్నను ఉత్సవ కమిటీ చైర్మన్ గా నియమించారు.

## కాలనీలో భూములు చదును పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు

### జగనన్న కాలనీలో మెరక పనులపై సమగ్ర విచారణ జరపాలి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో కోట్లాది రూపాయలు వెచ్చించి పేదలకు ఇళ్ల స్థలాలు పేరుతో భూములు కొనుగోలు చేసింది.ఆ భూముల్లో మెరక పేరుతో కోట్లు రూపాయలు బిల్లులు చెల్లింపుకు రంగం సిద్ధం చేసింది భూములు చదును పేరుకు,కొన్నిచోట్ల అసలు చేయకుండా,మరి కొన్నిచోట్ల తక్కువ పరిమాణంతో పనులు చేసి వాటిని ఎక్కువగా చూపించి లక్షల రూపాయలు చెల్లించేందుకు రంగం సిద్ధం చేసింది కాలనీలో భూములు చదును పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ప్రత్యేకించి గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో చెల్లించేలా ఆదేశాలు ఇచ్చరు.కొత్తపేట నియోజక వర్గంలో రూ.179 కోట్లు వ్యయంతో 348 ఎకరాలు భూములు కొనుగోలు చేశారు.17,000 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలంటూ పట్టాలు అందించారు ఎన్నికల సమయంలో ఆర్భాటంగా మహిళలకు బొట్టు పెట్టి, చీరలు అందించి కార్యక్రమం ముగించారు.ఏ గ్రామంలోనూ ఎక్కడ కాలనీలకు రహదారి సౌకర్యాలు కానీ వసతులు కానీ లేకుండా కాగితాలకే పట్టాలు పరిమితం చేశారు. జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించిన దాఖలాలు లేవు. కేవలం ప్రచార ఆర్భాటం కోసమే జగనన్న కాలనీ తీసుకొచ్చారు ఈ పథకం పేరిట కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేశారు.ప్రతి పంచాయతీలోనూ పది లక్షల విలువ కలిగిన చదును పనులు కేటాయించారు. ఉపాధి హామీ పథకం కింద ఈ పనులు చేపట్టడానికి కేంద్రం నిరాకరించడంతో గృహ నిర్మాణ శాఖకు



బదలాయించి తమ కార్యకర్తలకు బిల్లులు చెల్లించేశారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు.

## ఎన్‌ఎంఎంఎస్ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

### - డీఈవో షే సలీం భాషా

**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్:** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం భాషా పిలుపునిచ్చారు. స్థానిక బాలుర జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎన్ఎంఎంఎస్ పరీక్షకు నియమించిన సీఎస్, వోలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో సలీం భాషా మాట్లాడుతూ పది పరీక్షల మాదిరిగానే ఎన్ఎంఎంఎస్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణలో ఎక్కడ ఎటువంటి లోటుపాట్లకు అవకాశం ఉండరాదన్నారు. విద్యార్థులకు



ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్లు వంటి సౌకర్యాలు ఉండే విధంగా చూడాలన్నారు. పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఫర్నీచర్‌ను ఏర్పాటును చేయాలని సూచించారు. ప్రభుత్వ పరీక్షల విభాగం ఇన్‌చార్జ్ అసిస్టెంట్ డైరెక్టరు బి.హనుమంతరావు మాట్లాడుతూ అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ కేంద్రాల పరిధిలో 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులతో ప్రస్తుతం అమలవుతున్న విద్యాపరమైన అంశాలపై డీఈవో సలీం భాషా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్షా సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం, ఏఎంవో పి.రాంబాబు పాల్గొన్నారు.

## న్యూ లైఫ్ అనాధ ఆశ్రమంలో ఆణిముత్యం లాంటి విద్యార్థి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదువుకుంటూ ఎస్‌డిజి అసోసియేషన్ నేషనల్ పోటీలకు సెలక్ట్ అయిన విజయ్ అనే విద్యార్థి. వివరాలలోకి వెళ్ళితే, రామచంద్రపురం పట్టణంలో ముచ్చిమెల్లి రోడ్ న్యూ లైఫ్ సెంటర్ అనాధ ఆశ్రమంలో రాణిమేకల విజయ్ అనే విద్యార్థి ఎస్‌డిజి నేషనల్ టోర్నమెంట్‌కి సెలక్ట్ అవ్వడం జరిగింది. అయితే ఈ కురోడుకి అమ్మ,నాన్న లేరు, అయినా ఎవరు లేకున్నా ఏదోకటి సాందించాలనే పట్టుదలతో రాము అనే కోచ్ పర్యవేక్షణలో శిక్షణ పొంది రోజు నేషనల్ సెలక్ట్ అవ్వడం జరిగింది. మొన్న జరిగిన నవంబర్ 25 న నంద్యాలలో జరిగిన ఎస్.జి.ఎఫ్ టోర్నమెంట్ లో విజయ్ నేషనల్‌కి సెలక్ట్ అయ్యారు. ఈ నేషనల్ టోర్నమెంట్ డిసెంబర్ 23 నుండి 29 వరుకు ఢిల్లీ, బీహార్, జమ్మకాశ్మీర్ జరుగుతున్నాయని,ఈ టోర్నమెంట్ లో నేను పాల్గొనటం అదృష్టం అని విజయ్ అన్నారు. ఈ సందర్భంగా న్యూ లైఫ్ సెంటర్ అనాధ ఆశ్రమంలో యాజమాన్యం అభినందనలు, ఆశీస్సులు తెలియజేసారు.అలానే ఆశ్రమంలో విద్యార్థులు అల్ ది బెస్ట్ అఫ్ లక్ తెలిపారు.

## కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్‌వర్మతో బి.జె.పి. నాయకులు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కాట్రేనికోన మండలం గెద్దనాపల్లి విచ్చేసిన సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు యాళ్ల దొరబాబు ముమ్మిడివరం ఎమ్మెల్యే బుచ్చిబాబు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావు, బీజేపీ యువమోర్చా అధ్యక్షులు కొండేటి ఈశ్వర్ గౌడ్, సుంకర సాయి, రాఖీ, గానాల



సాయి, మట్టా సూరిబాబు, గ్రంధి నానాజీ, గొల్ల కోటి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రవీణ్‌కు అభినందన వెల్లువ



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎయిడ్స్ నిర్మూలన, అవగాహనలో విశేష కృషి చేసినందుకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు పొందిన రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపర్ డెంట్ డాక్టర్ ప్రవీణ్ పలువురు అభినందనలు తెలియచేశారు. ముఖ్య అతిథి పారామెడికల్ ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెఏ సి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, డాక్టర్ ప్రవీణ్ రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్‌గా విశేష కృషి చేశారని, జాతీయ,రాష్ట్ర స్థాయి అనేక అవార్డులు సాదించారని కొనియాడారు. అనేకమంది ప్రజలు ప్రాణాలు కాపాడడంతో పాటు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి గుర్తింపు తీసుకొచ్చారని మాధవరపు వెంకటేశ్వర్లు స్లాఘిన్చారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ సంఘ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు మద్దాల బాపూజీ,రిటైర్డ్ డీపీఎంఓ గొల్లపల్లి కృష్ణ,బక్కి రవీంద్ర,డి . కృష్ణరావు, ఏరియా ఆసుపత్రి డైరెక్టర్ కాటే సుబ్రహ్మణ్యం, వెల్ల నాగేశ్వరారావు, సూరిబాబు తదితరులు పాల్గున్న వారిలో ఉన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూతులను, పోలింగ్ విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ జరిగే కేంద్రాల వద్ద సాయంత్రం వరుకు పటిష్ట ప్రశాంతంమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్నారు. రామచంద్రపురంలో 94 శాతం, కే.గంగవరం 90శాతం, మండపేట 93శాతం, రాయవరం




93 శాతం, కపిలేశ్వరపురం 96 శాతంగా ఎన్నికల పోలింగ్ నమోదు అయ్యిందని తెలిపారు.

## జోరుగా పార్టీ సభ్యత్వాలు నమోదు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బ్రాడీపేట శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వద్ద టిడిపి సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ అండ్ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ మరియు పట్టణ తెలుగుదేశం నాయకులు గడి గోవింద్ మరియు ఆ వార్డు తెలుగుదేశం కార్యకర్తలు ఆధ్వర్యంలో 12,13,14 వార్డులలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఉండవిల్లి శివ, వాసంశెట్టి బాలా, తాళాబత్తుల మురళి, పడాల బాబి, నూనె బాబి, వంశి మరియు తదితర పెద్దలు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## స్వర్ణాంధ్రలో ఘనంగా వాలంటీర్స్ డే

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా సమాజం, పౌరుల కష్టాలు అవసరాలు తీర్చడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు. గురువారం స్థానిక స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో నిర్వహించిన ప్రపంచ వాలంటీర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులు ఆర్ఎంపి డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బళ్ల శ్రీనివాసరావు, హెల్పింగ్ హాండ్స్ అడ్మిన్ అనూప్ కుమార్ జైన్, సురేష్ కుమార్, హరిప్రసాద్ పాల్గొన్నారు. వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాంబాబు మాట్లాడుతూ సమాజంలో అవసరంలో ఉన్న వారిని అక్కున చేర్చుకుని ఆదరించి కనీస అవసరాలైన భోజనం, వసతి, దుస్తులు వైద్యం తదితర సేవలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఉచిత రీతిన అందిస్తున్నాయని తెలిపారు. ప్రకృతి విపత్తులప్పుడు పౌర సమాజం కష్టంలో ఉన్నప్పుడు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజల



పక్షాన నిలబడి వారి హక్కుల కల్పనతో పాటు ఎన్నో కష్టనష్టాల కోర్చి సేవలందిస్తున్నాయన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను ప్రభుత్వం గుర్తించి తగు ప్రోత్సాహం అందించాలని రాంబాబు కోరారు. డాక్టర్ బల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ రెండున్నర దశాబ్దాలుగా బహుముఖ సేవలు అందిస్తూ స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. అనూప్ కుమార్ జైన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సేవా సంస్థ స్ఫూర్తితో తన స్నేహితులతో కలిసి సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. అనంతరం పుష్కర ఘాట్ ప్రభుత్వాసుపత్రి వద్ద మొబైల్ ఫ్రీ ఫుడ్ సర్వీస్‌తో పాటు, లబ్ధిదారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, జి.దివ్యకుమారి, వై.హరికృష్ణ, జి.మీరాకుమారి, జె.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

### రాయవరంలో 93%22శాతం పోలింగ్

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. రాయవరం మండలంలోని పోలింగ్ కేంద్రం నెం.48 రాయవరం మండలపరిషత్ కార్యాలయంలో 43 మంది పురుషులు,12 మహిళలు ఓటు వేశారు .మొత్తం 59 మంది ఓటర్ లు వుండగా 55 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు 93%22 శాతం పోలింగ్ నమోదు అయినట్టు తెలిపారు. విజయవంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ముగిసినట్లు సహాయ ఓటరు నమోదు అధికారి మరియు తహశీల్దార్ ఐపి శెట్టి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ధాన్యం కొనుగోలులో నిబంధనలు సడలించాలి

**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** నిబంధనలు సడలించి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కాజులూరు, శీలలంక గ్రామాల్లో ఆయన పర్యటించారు. తుపాన్ ప్రభావంతో తడిసిపోయిన ధాన్యం రాశులను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లా డుతూ తేమ శాతం 20 శాతం ఉన్నా కొనుగోలు చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా అధికారులు చెబుతున్నారని, ఆచరణలో తేమ శాతం 16 ఉండాలని, అలాగైతేనే కొనుగోలు చేస్తామని చెబుతున్నారని అన్నారు. దీనివల్ల రైతులు రూ.200 నుంచి రూ.300 వరకూ కోల్పోతున్నారని అన్నారు.



## ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి ఆధ్వర్యంలో ప్రపంచ నేల ఆరోగ్య దినోత్సవం ర్యాలీ గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు నేల ఆవశ్యకతను గూర్చి వివరించారు.2002లో అంతర్జాతీయ సాయిల్ సైన్సెస్ యూనియన్ డిసెంబర్ 5న నేల దినోత్సవం జరిపేందుకు తీర్మానం చేసింది.దీనిపై అవగాహన కలిగించేందుకే ఏటా డిసెంబర్ 5న ప్రపంచ నేల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.పంచభూతాల్లో ఒకటైన నేల లేకపోతే ఈ ప్రపంచమే లేదని,సకల జీవరాశి మనుగడకీ నేల కీలకం అని తెలిపారు.కానీ మానవుని జీవన శైలి వల్ల రసాయన పద్ధతిలో ఎరువులు ఎక్కువగా వాడుతూ వ్యవసాయం చేయడం వల్ల నేల సారాన్ని కోల్పోతుంది అని తెలిపారు. ఇప్పటికీ మనం నేలను సంరక్షించకపోతే భావి తరాల మనుగడ ఆగమ్యగోచరంగా మారుతుంది.ఏటా నేల దినోత్సవం నాడు విద్యార్థులకు,ప్రజలకు దీనిపై అవగాహన కలిగిస్తున్నారు.నేలను కాపాడకపోతే చెట్లు పెరగవనీ, పంటలు పండవనే విషయాన్ని గుర్తు చేయడం జరిగింది. ప్రస్తుతం భూమి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రోజూ లక్షల టన్నుల చెత్త భూమిపై పేరుకుపోతోంది.ప్లాస్టిక్ వాడకం భూమికి హానికరంగా మారింది.అంతటా ఇదే పరిస్థితి దీని వల్ల నేలలో సహజ సారం దెబ్బతింటోంది అని తెలిపారు. నేలను సంరక్షించడం కోసం సంప్రదాయ పద్ధతుల్లో పంటలు పండించాలని నీటి వృథాను తగ్గించుకోవాలని అడవుల పెంపకం ద్వారా భూసారం పెరుగుతుందని స్లోగన్స్ చెప్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అధిక మొత్తంలో రైతులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్ట్ సమూహం చాలా కీలకం

### - ఎమ్మెల్సీ పద్మశ్రీ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** దేశంలో ఉన్న అతిపెద్ద సమూహం జర్నలిస్టులేదని ఎమ్మెల్సీ కరి పద్మశ్రీ పేర్కొన్నారు. అతిపెద్ద సమూహంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నో సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి వెళ్లి వాటిని పరిష్కరించడంలో ఎనలేని పాత్ర పట్ల ఆమె జర్నలిస్టులను అభినందించారు. గురువారం కాకినాడ రూరల్ గంగనాపల్లి గ్రామ పరిధిలోని బైపాస్ రోడ్డు పక్కన మామిడి తోటలో కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో హాజరై ప్రెస్ క్లబ్పై వారుకున్న అభిమానం చాటుకున్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ విశిష్టత అభివృద్ధి చేసిన కార్యక్రమాలను అధ్యక్ష, కార్యదర్శులు పి అచ్యుత రామారావు, జిశోభన్ బాబు, కోశాధికారి కోనేటి శ్రీనివాసరావులు వివరించారు. సభ కార్యక్రమం ముందు ఆటపాటలు నిర్వహించి వారిలో ఉన్న ప్రతిభను బహిర్గతం పరిచారు. కొందరు జర్నలిస్టులు డాన్స్ తమ ప్రతిభ, పాటవాలను చేసి చూపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ జర్నలిస్టు నిరంతరం పనిఒత్తిడుల్లో ఉంటూ మానసిక ఒత్తిడి గురవుతున్నారని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల వారిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు. జర్నలి స్టు తాము మిత్రులుగానే చూస్తామని వారి సంక్షేమం, అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడి వారి సమస్యలను తన వంతు పరిశీలించేందుకు ఎనలేని ప్రయత్నం చేస్తానన్నారు. రాష్ట్రస్థాయిలో కేంద్ర, స్థాయిలో జర్నలిస్టు సమస్య లపై తమ సాటి ప్రజాప్రతినిధులకు వివరిస్తానన్నారు. ఇటువంటి సమ్మేళనంలు నిర్వహించడం ద్వారా వారిలో మానసిక ఉల్లాసం పెరిగి మరింత రెట్టింపుతో పని చేస్తారని పద్మశ్రీ నారాయణరావు చెప్పారు. తాము పరిష్కరించదగ్గ సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని ఆమె చెప్పారు. కాకినాడ రూరల్ గంగనాపల్లి సర్పంచ్ కుమారుడు వైసీపీ నేత గీసాల శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులు పని ఒత్తిడిలో ఉండడంవల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారికోసం గంగనాపల్లి గ్రామంలో ఒక సామాజిక స్థలాన్ని కేటాయిస్తానని దానికి నిధులను సమకూర్చుకోవాలని హామీ ఇచ్చారు. అనంతరం పద్మశ్రీ దంపతులను ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యులు పలువురు జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం జర్నలిస్టుల్లో దాగివున్న తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. ఆటల్లో గెలుపొందిన వారికి నగదు, బహుమతులను పంపిణీ చేశారు

## 20వ రోజు జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికులు ధర్నా



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మూసివేసిన ఫ్యాక్టరీని తెరిపించి తమకు ఉపాధి కల్పించాలని మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరి కార్మికులు ధర్నా గురువారం 20 వ రోజుకు చేరుకుంది. ఈ ధర్నా శిబిరాన్ని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ గత నెల 16 వ తేదీన జీడిపిక్కలు ఫ్యాక్టరీ యాజమాన్యం అర్ధాంతరంగా ఫ్యాక్టరీ మూసివేసి కార్మికుల పొట్ట కొట్టింది అన్నారు. గత 20 రోజులుగా కార్మికులు ఆందోళన నిర్వహిస్తున్న యాజమాన్యానికి కానీ, ప్రభుత్వానికి గాని చీమకుట్టినట్టు లేదన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి ఉపాధి కల్పిస్తామని హామీలు గుప్పించిందన్నారు. ఉన్న ఫ్యాక్టరీలు మూతపడి ఉపాధి లేక కార్మికులు రోడ్డున పడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. వెంటనే ఫ్యాక్టరీని తెరిపించి 409 మంది కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, కె చక్రధర్, సిహెచ్ గోవిందు, ధర్మాజీ, ఎస్ జయలక్ష్మి, అన్నపూర్ణ, నాగలక్ష్మి, జి వరలక్ష్మి, శివలక్ష్మి, టి దేవి, పెద్ద ఎత్తున మహిళ కార్మికులు ఉన్నారు.

## కాకినాడలో 'వేగ జ్యుయలర్స్' షోరూం ప్రారంభం



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** నమ్మకం నాణ్యతలు ఆభరణాలుగా ఎన్నో ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రజల విశ్వాసం చూరగొన్న వేగ జ్యుయలర్స్ 4వ షోరూం గురువారం కాకినాడలోని బాలాజీ చెరువు సమీపంలో ప్రారంభించినది. ఈ సరికొత్త షోరూంను వేగ జ్యుయలర్స్ ప్రచారకర్త (బ్రాండ్ అంబాసిడర్) సినీ నటులు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ప్రముఖ సినీతార సంయుక్త మీనన్ కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలకృష్ణ మాట్లాడుతూ పుట్టినరోజు నుంచి ప్రతీ వేడుకకు అమ్మాయికి కొనే బంగారం విలువ ఆమె వయసుతో పాటు పెరుగుతూ వస్తుందని, బంగారమంటే ఖర్చు మాత్రమే కాదని అది భవిష్యత్తు తరాలకు సంపదన్నారు. కాకినాడ తన అత్తవారి ఇళ్లని ఇక్కడకు రావడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ జిల్లా యాస చాలా వెటకారంగా ప్రేమగా ఉంటుందన్నారు. కాకినాడతో ఆయనకి ఉన్న అనుబంధాన్ని బాలయ్య గుర్తు చేసుకున్నారు. ఇక్కడ ఒక రకం మోడల్ చూపించమంటే వందల రకాలు చూపిస్తున్నారని నటి సంయుక్త మీనన్ చెప్పారు. బంగారు, వజ్ర అభరణాలు అందుబాటు ధరలువేగలో ఉంటాయని సంయుక్త చెప్పారు. ఈ సందర్భంగా షోరూం ప్రారంభోత్సవానికి హాజరైన బాలకృష్ణ, సంయుక్త మీనన్లను చూసేందుకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు. సంస్థ యాజమాన్యం వనమా నవీన్, వనమా సుధాకర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమ వేగ జ్యుయలర్స్ ఆంధ్రప్రదేశ్,



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన బంగారు ఆభరణములు అందిస్తూ వారి విశ్వాసం పొందినట్లు చెప్పారు. నూతన షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా గురువారం నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు ప్రజలకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతీ ఆభరణం పైన 4.99% నుంచి 11.99% వరకు ఉంటుందని, బి ఐ ఎస్ హాల్ మార్క్ బంగారు ఆభరణాలు, సర్టిఫికేట్ తోటి డైమండ్స్ క్యారట్ ధర రూ.50,999/- మాత్రమేనని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరావు కొండబాబు), పార్టీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు నాయకులు అమన్ జైన్, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బిజెపి గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు ఏర్పాటు



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం పొట్లవాయి గ్రామం నందు బిజెపి మండల కన్వీనర్ కరక పవన్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ సంస్థ గత ఎన్నికల కార్యశాల భాగంగా బూత్ కమిటిలు ఏర్పాటు చేయటం. గ్రామ కమిటీల నిర్మాణం పై చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం నకు బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, ఎన్నికల జిల్లా సహ ప్రముఖ్, నోములరామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల సత్యనారాయణ, మడకం లక్ష్మణ్, అంగర నటరాజ్, పూసం భద్రయ్య, పల్లంటి చిట్టిబాబు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని, పోలిపాక 306,పొట్లావాయ్ 309,నర్సింగ పేట, పన్నెడు మంది సభ్యులతో బూత్ కమిటీ అధ్యక్షులు, 1,పల్లంటి కొండయ్య, 2,పూసం భద్రయ్య, ని ఎంపిక చేయటం జరిగింది. అనంతరం, బూత్ అధ్యక్షుల వారిని శాలువ కప్పి వారిని, గౌరవించి గ్రామ కమిటీ ప్రాముఖ్యత కి కొత్త స్వీకారం చుట్టటం జరిగింది. రాష్ట్ర పార్టీ సూచించిన టైం కి మిగతా 23బూత్ కమిటీలు ఏర్పాటు చేయటం కొరకు మండల పార్టీ కార్యక్రమాలు వేగవంతం చేయాలనీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి అన్ని మండల కమిటిలకు పిలుపునివ్వటం జరిగింది.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీలు సమస్యలపై పోరాడుతున్నారు

### యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికల సమస్యలపై మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పోరాడుతున్న తీరు ప్రశంసనీయమని యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏలేశ్వరం విచ్చేశారు. ఓటింగ్ సరళిని పరిశీలించి అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ ప్రగతిశీల భావాలు కలిగిన పిడిఎఫ్ ఎమ్మెల్సీలు సమస్యలపై పోరాడుతున్నారు అన్నారు. ప్రస్తుత చట్టసభల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రగతిశీల భావాలుగల నాయకత్వం అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఆయన వెంట సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు, ఏలేశ్వరం మండల సిపిఎం ప్రధాన కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, యుటిఎఫ్ నాయకులు ఎం రాం బాబు, పి జోగిరాజు, జి సుందర్రావు, జె సోమరాజు, ఎంవి.మోహన్రావు, సంజీవ్, ఆదివిష్ణు, రాజశేఖర్, నోమ్ము రాజు ఉన్నారు.

## మెగా పేరెంట్స్ డే

### తాళ్ళరేవు మండల ఎంఈఓ మోకా ఉమ

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల ఏడవ తేదీన మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు మండల ఎంఈఓ మోకా ఉమ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ప్రభుత్వ ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది నుంచి నిర్వహించనుందని అన్నారు. ఆయ పాఠశాలల్లోని 76 పాఠశాలలకు రూ 1.70 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. మండల పరిధిలో ని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించదలిస్తే స్థానిక సహకారం తీసుకోవాలని మీడియాకు తెలిపారు.

## కూనవరం కుంతీదేవి ఉత్సవానికి జమాల్ ఖాన్ 150 కేజీల బియ్యం వితరణ

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలం లో టేకుల బోరు గ్రామం లో గత నెల రోజులుగా జరుగుతున్న కుంతీదేవి ఉత్సవానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమల్ ఖాన్ 150 కేజీల బియ్యం గురువారం అందజేసారు.ఈ సందర్భంగా జామలాన్ మాట్లాడుతూ పండుగలు ఉత్సవాలు మనమధ్య మన ఐక్యత కొరకు వస్తుంటాయని సమిష్టి తత్వం, బంధాలు బలపడి అందరూ ఆనందంగా ఉండేందుకు దోహదపడతాయని అన్నారు. కూనవరం మండలంలో చరిత్ర ఆనవాలు కలిగిన అరుదైన కుంతీదేవి ఆలయం ఉండటం ఎంతో గొప్పవిషయమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాష్



రావు, సీనియర్ నాయకులు చెలికాని ఉమామహేశ్వరరావు, బండారు సాంబయ్య, ఎడ్ల రాంబాబు, మెకానిక్ వెంకన్న, వెంకటేశ్వర్లు, చింతూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల శ్రీరామ్, పసుపులేటి సాల్మన్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం : ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకమని ఎమ్మెల్సీ కరి పద్మశ్రీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నో సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించడంలో ఎనలేని పాత్ర పోషిస్తున్నారన్నారు. కాకినాడ రూరల్ గంగనాపల్లి గ్రామ పరిధిలోని బైపాస్ రోడ్డు పక్కన మామిడి తోటలో కాకినాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో హాజరై ప్రెస్ క్లబ్పై వారుకున్న అభిమానం చాటుకున్నారు. ముందుగా ప్రెస్ క్లబ్ విశిష్టత, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అధ్యక్ష, కార్యదర్శులు పి అచ్యుత రామారావు, జిశోభన్ బాబు, కోశాధికారి



కోనేటి శ్రీనివాసరావులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం పనిఒత్తిడుల్లో ఉంటూ మానసిక వేదనకు గురవుతున్నారని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల వారిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కాకినాడ ప్రెస్ క్లబ్ సభ్యులు పలువురు జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇద్దరు మరణానికి కారణం అయిన వ్యక్తికి జైలుశిక్ష

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం పోలీస్ స్టేషన్ లో 2018సంవత్సరం లో నమోదైన క్రైమ్ నెంబర్ 28/2018లో సెక్షన్స్ 304(11)338,337ఐ పి సి కింద రాజానగరం పోలీస్ స్టేషన్లో లారీని అజాగ్రత్తగా నడిపి ఇద్దరు మరణానికి కారణం అయిన మందాడి పిచ్చిరెడ్డి పై రాజమహేంద్రవరం రెండో అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వారి కోర్టులో జడ్జి బి పద్మ విచారణ జరిపి తొమ్మిది మంది సాక్షుల విచారణ అనంతరం నేరం రుజువు కావటంతో ఒక సంవత్సరం జైలు శిక్ష, మూడు వేల రూపాయలు జరిమానా విధించినారు. ఈ కేసులో ప్రాసీక్యూషన్ తరుపున పివి వి ఎస్ బి రాజు బలమైన వాదనలు వినిపించడం జరిగింది, రాజానగరం సి.ఐ వీరయ్య గౌడ్ పర్యవేక్షణలో కోర్ట్ కానిస్టేబుల్ దుర్గాప్రసాద్ సాక్షులు ను ప్రవేశ పెట్టినారు. అప్పటి సి ఐ సుబ్రహ్మనేశ్వరరావు కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్ట్ చేశారు.




# నన్నయ వర్సిటీ యోగా జట్ల ఎంపిక

**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో యోగా టీమ్ సెలక్షన్సను గురువారం నిర్వహించారు. యూనివర్సిటీ యోగా హాల్ లో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి పురుషులు, మహిళలు హాజరై తమ ప్రతిభను కనపరిచారు. పోటీల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్, స్పోర్ట్స్ బోర్డు ఇన్ఛార్జి సెక్రటరీ ఆచార్య జి.సుధాకర్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు యోగా ఎంతో దోహదపడుతుందన్నారు.



## గుంటూరులో 15న మాలల మహాగర్జన సభను

# విజయవంతం చేయండి

**- ఆంధ్ర మాలమహానాడు రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు ఉల్లంరవి పిలుపు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఎస్సీవర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15న గుంటూరులో జరిగే మాలల మహాగర్జన విజయవంతం చేయాలని మాల మహానాడు స్టేట్ సెక్రెటరీ గారా అప్పారావు,ఆంధ్రమాల మహానాడు రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు ఉల్లం రవి పిలుపునిచ్చారు. గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో ఉల్లం రవి మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో సుప్రీం కోర్టు కూడా వర్గీకరణ చెల్లదని తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. వర్గీకరణకు రాజ్యాంగం ప్రకారం చట్టబద్దత లేదని ఉల్లం రవి అన్నారు. దీనివల్ల మాలలకు నష్టం జరుగుతుందని అందుకే గుంటూరులో ఈనెల 15 న మాలల మహాగర్జన సభ నిర్వహించి సత్తా చాటుతామని చెప్పారు. వర్గీకరణను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని ఉల్లం రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ నాయకులు కరూపోతు అచ్చుబాబు,వల్లూరు రాజేష్, బెల్లాన భాస్కర్, గాలి రాధాకృష్ణ, నేతల కిషోర్, పిల్లి వినోద్, ఉత్తరవిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పి.టి.ఎస్.ఎఫ్.రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నల్లబోతుల భవాని



**నియామకపత్రం అందించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొల్లాపు వేణు**
**విద్యాహక్కుచట్టం ప్రకారం కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలకు 25 శాతం ఉచిత సీట్లు ఇవ్వాలి**
**పేదలకు మంచి భవిష్యత్తు అందించడమే మా లక్ష్యం కొల్లాపు వేణు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యా హక్కుచట్టం ప్రకారం కార్పొరేట్ విద్యాసంస్థలు పేదలకు 25 శాతం ఉచిత సీట్లు ఇవ్వాలని పేరెంట్స్ టీచర్స్ అండ్ స్టూడెంట్స్ యునైటెడ్ ఫెడరేషన్ (పి.టి.ఎ.స్.ఎఫ్.)వ్యవస్థాపక అధ్యక్షుడు కొల్లాపు వేణు డిమాండ్ చేశారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరక్ష్యరాస్యత నిర్మూలన, సంపూర్ణ అక్షరాస్యత సాధించుటయే ధ్యేయంగా మరియు "అందరూ చదవాలి అందరూ ఎదగాలి"అన్న లక్ష్యంతో పి.టి.ఎస్.ఎఫ్ ఏర్పడిందన్నారు. విద్యను వ్యాపారంగా ఎందుకు చూస్తున్నారని ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఎ ప్రకారం 6 నుంచి 14 ఏళ్ల వయసు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అమలులో ఉందన్నారు. పేదలు చదువుకునేందుకు ఇది అమలులోకి వచ్చిం దన్నారు. కాని ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలు వారికి 25 శాతం ఉచిత సీట్లు ఇవ్వాలని కానీ ఆ సంస్థలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. అనాధలు, వీధి బాలలకు ప్రభుత్వం ద్వారా తగిన సహకారం అందించి వారికి మంచి భవిష్యత్తు అందించడానికి తమ సంస్థ కృషి చేస్తుందని కొల్లాపు వేణు చెప్పారు.

**రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నియామకం:**
తమ సంస్థ విస్తరణలో భాగంగా గత కొద్ది సంవత్సరాలుగా అనేక ప్రజాసేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, ప్రజల సమస్యలు పరిష్కరిం చుటలో ఎంతో కృషి చేస్తున్న రాజమండ్రి వాస్తవ్యు రాలు, నిగర్వి, స్నేహశీలి, కార్యదీక్షకురాలు అయి నటువంటి నల్లబోతుల భవాని శ్రీనివాస్ ను రాష్ట్ర అధ్యక్ష్యులు నియమించినట్లు కొల్లపు వేణు (రాజా) చెప్పారు. ఈ మేరకు ఆమెకు నియామక పత్రం అందజేశారు. థమ సంస్థ కమిటీ సిఫార్సు మేరకు ఈ రోజు PTSF రాష్ట్ర మహిళా విభాగానికి రాష్ట్ర అధ్యక్ష్యురాలుగా అమెను నియమించడం జరిగిందని అదే విధంగా రాష్ట్ర మహిళా మహిళా ఉపాధ్యక్షురాలుగా పెందుర్తి ధనలక్ష్మి ని, రాష్ట్ర మహిళా కార్యదర్శిగా పరమట భారతిని,రాష్ట్ర మహిళా సహాయ కార్యదర్శిగా దొంగా పద్మజని, నియమించడం జరిగిందన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కోశాధికారి షేక్ కరీమున్నిసా బేగం,డి.అరుణ కుమారి, ఎన్.శ్రీనివాస రావు, కాకిలేటి రవీంద్ర, పి.వనజ, బి. లీలావతి, సీత, కనక దుర్గ, బి. సునీత, ఎస్.ఝాన్సి, కాకిలేటి దుర్గారావు, దొంగా వేణు, దొంగ పద్మజ,పి.సత్య,అర్జా కుమార్ బాబు,పిల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర కీలకం

**స్వర్ణాంధ్రలో ఘనంగా ఇంటర్నేషనల్ వాలంటీర్స్ డే : డాక్టర్ గుబ్బల రాంబాబు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా సమాజం, పౌరుల కష్టాలు అవసరాలు తీర్చడానికి స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు. గురువారం ఉదయం స్థానిక స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో జరిగిన ప్రపంచ వాలంటీర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులు ఆర్.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ల శ్రీనివాసరావు, హెల్పింగ్ హాండ్స్ అడ్మిన్ అనూప్ కుమార్ జైన్,సురేష్ కుమార్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భానికి ప్రత్యేకగా వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ సమా జంలో అవసరతలో ఉన్న వారిని అక్కున చేర్చుకుని ఆదరించి కనీస అవసరాలు అయినా భోజనం, వసతి, దుస్తులు, వైద్యం తదితర సేవలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఉచిత రీతిన అందిస్తున్నాయని తెలిపారు . ప్రకృతి విపత్తులప్పుడు పౌర సమాజం కష్టంలో ఉన్నప్పుడు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కల్పనతో పాటు ఎన్నో కష్టనష్టాలు కూర్చి సేవలందిస్తున్నాయన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థలను ప్రభుత్వం గుర్తించి తగు ప్రోత్సాహం అందించాలని రాంబాబు కోరారు. డాక్టర్ బళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ గత రెండున్నర దశాబ్దాలుగా బహుముఖ సేవలు అందిస్తూ స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. అనూప్ కుమార్ జైన్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సేవా సంస్థ స్ఫూర్తితో తన స్నేహితులతో కలిసి సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, జి దివ్యకుమారి,వై. హరికృష్ణ,జి. మీరాకుమారి, జె కొండలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మొబైల్ ఫ్రీ ఫుడ్ సర్వీస్ తో పాటు,లబ్ధిదారులకు దుస్తులను స్వర్ణాంధ్ర పక్షాన పంపిణీ చేశారు.

## వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ చే

# వృద్ధులకు పింఛన్లు, దుప్పట్లు పంపిణీ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.కె.వి.టి.డిగ్రీ కళాశాల ఆనందా గార్డెన్స్ లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన వృద్ధులకు పింఛన్లు,ఒక పేద విద్యార్థికి ఉపకార వేతనం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వాసంశెట్టి గంగాధర్, మణిశంకర్,గణేష్ కుటుంబసభ్యులు,కడియాల శ్రీనివాస్, కొత్తూరి బాల భీమరాజు, ఆదిరెడ్డి రామకృష్ణ,రొక్కం గోపి,కొయ్యల అప్పారావు లను క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగాభవాని వేదిక మీదకు ఆహ్వానించారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఈ సంస్థ గత 14 సంవత్సరాలు గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని, ప్రతినెల వృద్ధులకు పించన్లు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని అభివర్ణించారు. కార్యదర్శి గంగాభవాని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం వాసంశెట్టి గంగాధరరావు, కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు.

ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.500 చొప్పున 80 మంది వృద్ధులకు రూ.40 వేలు వృద్ధాప్య పించన్లు అంద చేశారు. గంగాధర్ భార్య దివంగత వరలక్ష్మి సంస్మరణార్థం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా జరిగాయి. కార్యక్రమంలో భేరి రత్నాంబ, వృద్ధులకు అల్పాహారం అందించారు.

వారణాసి కామే శ్వరి హైదరాబాద్ నుంచి నిరుపేద విద్యార్థినులు విద్య నిమిత్తం రూ.15 వేలు,ర్యాలీ ఉమా మహేశ్వరరావు రూ.5000 విద్య నిమిత్తం అంద చేశారు. కార్యక్రమంలో వ్యవస్థాపకులు పామర్తి గోపాలరావు, భేరి రత్నాంబ, లంకే శ్రీదేవి, శీలం రామకృష్ణ, అనసూరి శ్రీనివాస్, బొల్లా సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అంతా అధ్యక్షుడు శనపతి సత్తిబాబు,కార్యదర్శి గుబ్బల గంగా భవాని ఆధ్వర్యంలో జరిగింది.

# వికలాంగులకు జైపూర్ కృత్రిమ కాళ్ల, రోబోటిక్, క్యాలిఫర్స్ అందజేత



**కొవ్వూరు, విశ్వంవాయిస్ న్యూస్:** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో విజయవాడ సుదీక్షన్ ఫౌండేషన్ వారి సహకారంతో మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం నందు ఉభయగోదావరి జిల్లాల పలు ప్రాంతాలకు చెందిన 40 మంది వికలాంగులకు జైపూర్ లెగ్స్, రోబోటిక్ లెగ్స్, క్యాలిఫర్స్ విజయవాడలో కృత్రిమ కాళ్లు ఉచితంగా అందించడం జరిగింది. ప్రయాణ ఖర్చులు నిమిత్తం దాతలు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి అబెద్నెగో ధన్య వాదములు తెలియజేశారు. అందుకున్న వికలాంగులు మాట్లాడుతూ ఒక్కరూపాయి కూడా తీసుకోకుండా మా మీద భారం పడకుండా, కొలతులు తీసుకుని, మాకు ఎంతగానో సహకరించిన దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులకు, విజయవాడ సుదీక్షన్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి అబెద్నెగో,ప్రభాస్, తొర్లపాటి రాజీవ్,అనపర్తి రాజు పాల్గొన్నారు.

## డిసెంబర్ 7న జిల్లాలో పేరెంట్ టీచర్స్

# సమావేశాన్ని విజయవంతం చేయండి

**- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే మెగా పేరెంట్స్,టీచర్స్ మీట్ పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. ఈనెల 7న నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాల్లో పాల్గొని విజయవంతం చేయాలని గురువారం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుతున్న పాఠశాలల్లో వసతులు, విద్యాబోధనను మెరుగుపరిచే నిమిత్తం ఈ మెగా పేరెంట్-టీచర్స్ సమావేశాలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనలో నాణ్యతను పెంచడంతోపాటు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో ఈనెల 7న అన్ని ప్రభుత్వ పాఠశాలలోనూ తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 987 ప్రభుత్వ పాఠశాలలకు గాను, ఇందులో 714 ప్రైమరీ పాఠశాలలు, 72 అప్పర్ ప్రైమరీ, 201, హైస్కూలు ఉన్నాయన్నారు. మొత్తం 987 పాఠశాలల్లోను పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించడానికి ఇప్పటికే పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులందరికీ ఆహ్వాన పత్రికలు పంపించడం జరిగిందన్నారు. ఈ సమావేశాలు సక్రమంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు సూచించిన సలహాలు, సూచనలు మేరకు తమ పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉన్న పాఠశాలకు సంబంధించి భవిష్యత్తులో అవసరమైన విధి విధానాలు రూపకల్పనకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. ఇది ఒక మంచి అవకాశంమని తప్పనిసరిగా తల్లిదండ్రు లు ఈ సదస్సులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు. తమ పిల్లల సమగ్ర వివరాలతో కూడిన ప్రోగ్రాస్ కార్డులను తల్లిదండ్రులకు ఈ సందర్భంగా అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రత్యేకంగా జిల్లాలో విద్యార్థులందరికీ ఆరోగ్య సమాచారంతో కూడిన కార్డులు కూడా పంపిణీ చేస్తారన్నారు.

జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున అధికారులు ఈ సమావేశాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పటిష్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపరచాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

కార్యక్రమంలో భాగంగా:-
ఉదయం 9 నుంచి 9.30 తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు, అతిథులను విద్యార్థులు, ఉపాధ్యాయులు ద్వారం వద్ద ఉండి స్వాగతం పలుకుతారు. ఆయా తరగతి గదుల్లో విద్యార్థులు, తల్లితండ్రులు సమావేశమవుతారు. ఉపాధ్యాయులు ఒక్కో విద్యార్థి హెూలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టును చదివి వినిపిస్తారు. దీనికోసం ప్రత్యేకంగా టేబుల్,కుర్చీని ఏర్పాటు చేస్తున్నారు. తల్లితండ్రులకు రంగోలి,టగ్ ఆఫ్ వార్ పోటీలను వారే నిర్వహిస్తారు. పాఠశాల మైదానంలో సంయుక్త సమావేశాన్ని జరుపుతారు. ఎస్ఎంసీ సభ్యులు వేదికపైకి ఆహ్వానించి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్కూల్ ప్రోగ్రెస్ రిపోర్టును వివరిస్తారు. పాఠశాల సాధించిన ఘనత,భవిష్యత్ లక్ష్యాలను తెలియజేస్తారు. అనంతరం సైబర్ క్రైమ్ గురించి ఉపాధ్యాయులు లేదా మహిళా పోలీస్ అవగాహన కల్పిస్తారు. ఉన్నత స్థానం సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థులు, తమ విజయ గాథలను తెలియజేస్తారు. కార్యక్రమానికి హాజరైన ఇద్దరు అతిథులు ప్రసంగం,తదుపరి పాఠశాల అభివృద్ధిపై తల్లితండ్రులు, పూర్వ విద్యార్థుల నుంచి అభిప్రాయాలను, సలహాలను స్వీకరిస్తారు.

తదుపరి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం.. విద్యార్థులకు, తల్లితండ్రులకు, అతిథులకు,పూర్వ విద్యార్థులకు శుభ దిన భోజనం ప్రారంభమవుతుంది.

## వివాహ వేడుకకు హాజరైన
### అనపర్తి నియోజవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామానికి చెందిన వా సంశెట్టి మురలీకృష్ణ వల్లీ సత్యదుర్గ దంపతుల కుమార్తె మెహెర్ మాణిక్య మానస, తాటిపాక గ్రామ వాస్తవ్యులు గుబ్బల హరి బాబు ఇందిరాదేవి దంపతుల కు మారుడు ఉదయ సత్య కిరణ్ వివాహ వేడుకకు హాజరైన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి నియో జవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి.



## రైలుకు ఎదురుగా బైక్‌పై దూసుకెళ్లిన వ్యక్తి
### గేట్‌కీపర్ సమయస్ఫూర్తితో దక్కిన ప్రాణాలు

**నవీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఓ వ్యక్తి తిరుపతి వెళ్తున్న రైలుకు ఎదురుగా ద్విచక్రవాహనంపై దూసుకెళ్లాడు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం దర్యాపూర్ రైల్వేగేట్ వద్ద చోటు చేసుకుంది.. గేట్ కీపర్ సమయ స్ఫూర్తితో వ్యవహరించి నవీపేట స్టేషన్‌మాస్టర్‌కు సమాచారం అందించారు. ఆయన లోకోపైలట్‌కు విషయం చెప్పడంతో రైలు నిలిపివేశారు. దీంతో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ప్రాణం నిలబడింది. బైక్‌ను నడిపిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో అరగంట పాటు రైలును అక్కడే నిలిపేశారు.. ఆర్పీఎఫ్ పోలీసులు వాహనదారుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణ నిమిత్తం నిజామాబాద్ కార్యాలయానికి తరలించారు.



# ఆదిరెడ్డిపై రెచ్చిపోయి పోస్టులు పెడితే తీవ్రపరిణామాలు తప్పవు

- సాగర్ నేరచరిత్ర తెలుసుకుని మాట్లాడు భరత్
- వైసీపీ పాలనలో దళితుల వేధింపులు,హత్యలు గుర్తులేదా ?
- టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చినరాజు,బేసరి చిన్ని

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సోషల్ మీడియాలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పై అనుచిత వ్యాఖ్యలు, కించపరిచే పోస్టులు పెట్టిన సాగర్ ను అరెస్టు చేశాక పోలీసులకు అతని పాత నేరచరిత్ర తెలిసిందని, మాజీ ఎంపీ మార్గాని భరత్ ఇది తెలుసుకుని మాట్లాడాలని టీడీపీ రాజమండ్రి సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చినరాజు, 47వ వార్డు టీడీపీ ఇన్చార్జి బేసరి చిన్న సూచించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో గురువారం వారు మీడియాతో మాటా ్లడారు.చాపల చినరాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాజమండ్రి ప్రజలు 72 వేలకు పైగా మెజారిటీతో చిత్తుగా ఓడించడంతో మైండ్ బ్లాంక్ అయిపోయి... ఇక్కడి వారికి ముఖం చూపలేక భరత్ విజయవాడలో మీడియాతో మాట్లాడారని ఎద్దేవా చేశారు.గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో దళితుల హత్యలు, అవమానాలు, శిరోముండనాలు ఎన్నో జరిగాయని, అప్పుడు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఆనాడు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపట్ల వైసీపీ ప్రభుత్వం ఎలా ప్రవర్తించిందో అందరికీ తెలిసిందేనని అన్నారు. నాడు దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వహయాంలో ఎమ్మెల్సీ అనంత బాబు డ్రైవరు సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేశారని మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్ ను పిచ్చివాడిగా ముద్రవేసి మృతికి కారణమైందని,మరికొందరికి శిరోముండనం, హత్యలకు పాల్పడినప్పుడు భరత్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. నేరం చేసిన వారు ఎవరైనా చట్టానికి అతీతులు కారని వారికి శిక్ష తప్పదని చినరాజు అన్నారు. సాగర్ మీ వైసీపీలో ఎప్పుడు చేరాడని ప్రశ్నించారు. ముందస్తు పథకం ప్రకారం సాగర్ చొక్కా తీసినట్లు తెలుస్తోందన్నారు. భరత్ కు రాజమండ్రిలో మాట్లాడే దమ్ము ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. 47వ డివిజన్ ఇంచార్జ్ బేసరి చిన్న మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాజారెడ్డి రాజ్యాంగం నడిచిందని, కూటమి ప్రభుత్వ పాలనలో అంబేద్కర్



రాజ్యాంగం అమలవుతోందన్నారు.సాగర్ పై పాత కేసులు చాలా ఉన్నాయని, అందుకే పోలీసులు విచారించారని చెప్పారు. చిన్న విషయాన్ని రాష్ట్ర అంశంగా మార్చి విజయవాడలో మీడియాతో మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ రెచ్చిపొమ్మంటే రెచ్చిపోయి సోషల్ మీడియాలో పోస్టులు పెడితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. గత ఐదేళ్ల పాలనలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్క రుణం మంజూరు చేయలేదని మండి పడ్డారు. సాగర్ ను వైసీపీ వారే మట్టుపెట్టే అవకాశం ఉందని అతను జాగ్రత్తగా ఉండాలని బేసరి చిన్న హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో టీడీపీ జిల్లా పార్లమెంట్ నాయకులు బంగారు నాగేశ్వరరావు, యర్రంశెట్టి రాజ్ కుమార్,కానేటి ప్రభుదాస్,బూరా రమణ,మేడికొండ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖాధికారులతో మంత్రి గొట్టిపాటి పూర్తి స్థాయి సమీక్ష

- రానున్న 6 నెలలకు సంబంధించి శాఖ పరమైన చర్యలపై చర్చ
- ప్రజలపై భారం తగ్గించేలా విద్యుత్ కొనుగోళ్ల పై చర్చించిన మంత్రి గొట్టిపాటి
- రానున్న 6 నెలల్లో విద్యుత్ డిమాండ్, సరఫరాల అంచనాపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** గత ప్రభుత్వ పాలనలో నిర్వీర్యమైన విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. సచివాలయంలో గురువారం విద్యుత్ రంగానికి సంబంధించి ట్రాన్స్ కో, జెన్ కో, డిస్కంల సీఎండీలతో మంత్రి గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే 6 నెలలకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, సరఫరాతో పాటు పలు అంశాలను చర్చించారు. ఆరు నెలలకు సంబంధించి విద్యుత్ వినియోగం, డిమాండ్ లకు అనుగుణంగా ఏ విధంగా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలి అనే దానిపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత ప్రభుత్వ తప్పిదాలు ప్రజలకు భారం కాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు భారం లేకుండా విద్యుత్ కొనుగోళ్లు ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు. గత ఐదేళ్ల పాటు చేసిన చారిత్రాత్మక తప్పిదాలు ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు గుది బండగా మారాయని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని, అందుకు అనుగుణంగానే విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలూ ఎదురు కాకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. సోలార్, విండ్ వంటి పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో ఉత్పత్తిని... డిమాండ్ మేరకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఏ ఏ ప్రాంతాల్లో, ఏ ఏ కాలాల్లో విద్యుత్ వినియోగం పెరుగుతుందో.., ఎప్పుడు తగ్గుతుందో పరిశీలించి దానికి తగినట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు. అదే విధంగా లో ఓల్టేజ్ సమస్యలు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా, ఫౌల్ట్రీ రంగాలకు ఇచ్చే రాయితీలపై అధికారులతో మంత్రి చర్చించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు అందించే ఉచిత విద్యుత్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టాలన్నారు. రాబోయే 6 నెలల కాలానికి విద్యుత్ రంగానికి సంబంధించి ఎటువంటి సమస్యలూ... లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని మంత్రి పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, జెన్ కో ఎండీ చక్రధర్ బాబు, ట్రాన్ కో జేఎండీ కీర్తీ చేకూరి తో పాటు డిస్కం ల సీఎండీలు, పలువురు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# చేనేత అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

### చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖా రాణి
### హైదరాబాద్ లో "సేవ్ ది వీవ్" చేనేత ప్రదర్శన ప్రారంభం
### హాజరైన నటి రేణు దేశాయ్



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** చేనేత కార్మికుల అభ్యున్నతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, చేనేత వస్త్రం అమ్మ చల్లని ఒడి వంటిందని రేఖా రాణి అభివర్ధించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత, జౌళి శాఖ, రూమ్9 సహకారంతో జూబ్లిహిల్స్ రోడ్ నెంబర్ 41లో ని రూమ్9 పాప్ అఫ్ స్టోర్ లో ఏర్పాటు చేసిన సేవ్ ది వీవ్ 6– రోజుల చేనేత వస్త్ర ప్రదర్శన ను రేఖా రాణి గురువారం ప్రారంభించారు. నటి, శ్రీ ఆద్య యానిమల్ షెల్టర్ వ్యవస్థాపకురాలు రేణు దేశాయ్ జ్యోతి ప్రజల్వన చేశారు. రేఖా రాణి మాట్లాడుతూ భారతీయ సంస్క–తిలో చేనేతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రాచీన కళ గా ఉన్న చేనేత కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. రేణు దేశాయ్ మాట్లాడుతూ నేటి యువత బాధ్యతగా చేనేతను ఆదరించి, ప్రోత్సహించాలన్నారు. రూమ్9, సెలెబ్రిటీ సీక్రెట్స్ ఫౌండర్ డాక్టర్ మాధవి చౌదరి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ కొనసాగుతున్న ప్రదర్శనలో ఆంధ్రప్రదేశ్ లో ని అనేక జిల్లాల నుండి ఇక్కడ హ్యాండ్ లూమ్ , పట్టు, కాటన్, డ్రెస్ మేటీరియల్స్, హ్యాండిక్రాఫ్ట్స్ వంటి వేలాది రకాల వస్త్రోత్పత్తులు అందుబాటులో ఉంచారని వివరించారు.

పద్మశ్రీ పద్మజా రెడ్డి, సామా జికవేత్త విలేఖ బోయపాటి, నటి ప్రగతి మహావాది, కాలా తాటికొండ – డా. నిర్లేపా క్రొవ్విడి, సీఎస్బీ ఐఏఎస్ అకాడమీ వ్యవస్థా పకురాలు బాల లత మల్లవరపు, తెలంగాణ అదనపు కార్మిక కమిషనర్ డాక్టర్ ఈ.గంగాధర్, తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.



### కొవిడ్ వైరస్ మెదడులోనే
# నాలుగేళ్లు ఉంటుంది!



కొవిడ్ బాధితుల తలలో ఆ వైరస్ కనీసం నాలుగేళ్లు ఉంటుందని జర్మనీ పరిశోధకుల అధ్యయనంలో తేలింది. 'సెల్ హోస్ట్ అండ్ మైక్రోబ్' అనే జర్నల్ ల్లో ఆ వివరాలను ప్రచురించారు. "మెదడులోని పొరల్లో వైరస్ తాలూకు స్పైక్ ప్రొటీన్ ఉండి పోతుంది. దీంతో నరాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. మెదడు పనితీరు వేగంగా మందగిస్తుంది" అని వివరించారు.

## అల్లు అర్జున్ టీమ్ పై కేసు నమోదు

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** సంధ్య థియేటర్ ఘటన పై చిక్కడపల్లి పోలీసుల కేసు నమోదు సెక్షన్ 105,118 BNS యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసిన పోలీసులు అల్లు అర్జున్ థియేటర్ కు వస్తున్న సందర్భం లో భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించిన సంధ్య థియేటర్ యాజమాన్యం అల్లు అర్జున్ వస్తున్న విషయం పోలీసులకు సరైన సమయంలో చెప్పకుండా బాధ్యతరాహిత్యంగా వ్యవహరించిన అల్లు అర్జున్ టీం పై కూడా పోలీసులు కేసు నమోదు

### అభిమాని ప్రాణాన్ని బలిగొన్న
# అల్లు అర్జున్ ను వెంటనే అరెస్టు చేయాలి

- సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ బాధ్యతారహిత్యంతో రేవతి అనే మహిళ చనిపోవడంతో పాటు, తన కొడుకు చావు బతుకుల్లో హాస్పిటల్ లో చికిత్స పొందు తున్నాడు. పెద్ద ఎత్తున అభిమానులు ప్రీమియర్ షో కు వచ్చినప్పుడు బాధ్యతగా వ్యవ హరించాల్సిన అల్లు అర్జున్ దానికి భిన్నంగా వ్యవహరించి షో కి వచ్చాడు. దీంతో తొక్కిస లాట జరిగి ఒక నిండు ప్రాణం పోవడమే కాకుండా అనేకమంది హాస్పిటల్ పాలయ్యారు. ఇప్పటికే సినిమా టికెట్ల రేట్లను 3వేల వరకు





పెంచి పేద మధ్యతరగతికి చెందిన సినిమా అభిమానుల జేబులను గుల్ల చేశారు. సినిమా మీద పెట్టిన పెట్టుబడులను సొమ్ము చేసుకోవడం కోసం, భారీగా లాభాలను ఆర్జించి జనం సొమ్మును దోచుకోవడం కోసం విపరీతమైన హైప్ క్రియేట్ చేశారు. అభిమానుల భారీ స్పందనతో తొక్కిసలాట జరిగింది.

సినిమా వినోదాలను పంచే విధంగా ఉండాలి కానీ విషాదాలను మిగిల్చే విధంగా ఉండ కూడదు. ప్రజా సమస్యలపై పోరాడుతున్నప్పుడు నిరసన, ఆందోళన కార్యక్రమాలకు జనం రాకుండా పరిమితులు విధిస్తూ, అక్రమంగా నాయకులను అరెస్టు చేస్తూ అనేక ఆటంకాలు పోలీసు యంత్రాంగం, ఉన్నతాధికారులు కల్పిస్తారు. జనం గుమికూడుతే లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని చెప్తారు. మరి అర్ధరాత్రి హీరో తన వ్యక్తిగత స్వలాభం కోసం వస్తే ఎలాంటి ఆటం కాలు లేకుండా ఎలా ఆహ్వానించారో చెప్పాలి.ఆరుగాలం చెమటోడ్చి రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వని పాలకులు పెట్టుబడిదారులు సినిమాలు తీస్తే ప్రత్యేకమైన జీవోలు తీసుకొచ్చి టికెట్ల రేట్లు పెంచడానికి అవ కాశం ఇస్తున్నారు వీరి కపటనీతిని విద్యార్థులు, యువకులు గమ నించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ ఘటనకు కారణమైన జీరో (హీరో కాదు) అల్లు అర్జున్ పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తు న్నాం. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పుష్ప 2 సినిమా ప్రదర్శనను అడ్డుకుంటామని హెచ్చ రిస్తున్నాము.

# ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల: సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "రోటీ, కపడా, ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదం. ఇల్లు, వ్యవసాయ భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తారు. అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ.. ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదు. రూ.10 వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం నేడు రూ.5 లక్షలకు చేరుకుంది. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తున్నాం. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది మా లక్ష్యం. తొలి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్ధిదారుల నమోదు చేయనున్నారు. ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నారు. నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు తొలి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల ఎంపిక చేయనున్నారు..

### నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లిన
# పీఎస్ఎల్వీ-సీ59



శ్రీహరికోట: శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ-సీ59 వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది.. సాయంత్రం 4.04 గంటలకు వాహకనౌక నిప్పులు చిమ్ముతూ దూసుకెళ్లింది. ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3తో పాటు మరికొన్ని చిన్న ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ద్వారా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించింది. ప్రోబా-3లో రెండు ఉపగ్రహాలు ఉంటాయి. వీటి బరువు 550 కిలోలు. సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై పరిశోధనలు చేయడం ఈ ప్రాజెక్టు ఉద్దేశం. ఇందుకోసం అవి పరస్పరం సమన్వయంతో ఒక క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరిస్తాయి. ఈ తరహా ప్రయోగాన్ని చేపట్టడం ప్రపంచంలోనే ఇది మొదటిసారని ఈఎస్ఏ తెలిపింది..


## గేమ్ ఛేంజర్.. టికెట్స్ విషయంలో ఏం చేస్తారో?



టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్.. గేమ్ ఛేంజర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ తెరకెక్కిస్తున్న ఆ మూవీ.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన విడుదల కానుంది. దీంతో మెగా అభిమానులు మూవీ కోసం వెయిట్ చేస్తున్నారు. అయితే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప -2 నేడు రిలీజ్ అయిన విషయం తెలిసిందే. మంచి టాక్ అందుకుని దూసుకుపోతున్న ఆ మూవీ టికెట్ రేట్లను భారీగా పెంచుకునేందుకు మేకర్స్.. తెలుగు రాష్ట్రాల నుంచి అనుమతులు అందుకున్నారు. అందులో ఆంధ్రప్రదేశ్ కన్నా తెలంగాణలో రేట్లు కాస్తంత ఎక్కువ ఉన్నాయి. ఇప్పుడు భవిష్యత్తులో రానున్న గేమ్ ఛేంజర్ సహా పలు భారీ బడ్జెట్ మూవీస్ కూడా టిక్కెట్ రేట్ల విషయంలో పుష్ప లాంటి అనుమతులు తీసుకుంటాయనే ఊహాగానాలు వస్తున్నాయి. గేమ్ ఛేంజర్ మేకర్స్ కూడా రేట్లను పెంచుకునేందుకు అభ్యర్థించే అవకాశాలు బోలెడు ఉన్నాయి. కానీ పుష్ప సీక్వెల్ లాగా భారీగా రేట్లు పెంచితే.. ఆ వ్యూహం క్లిక్ అవుతుందో లేదో ఇప్పుడు అసలు ప్రశ్న. ఎందుకంటే అన్ని సినిమాలకు హైప్ క్రియేట్ అవ్వదు. ఒక్కో మూవీకి ఒక్కోలా ఉంటుంది. పుష్ప-2 అనౌన్స్మెంట్ నుంచే మంచి బజ్ నెలకొంది. ఆ తర్వాత వరుస అప్డేట్స్ తో మేకర్స్ సందడి చేశారు. టీజర్, ట్రైలర్, సాంగ్స్, పోస్టర్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. వేరే లెవెల్ లో బజ్ క్రియేట్ చేశాయి. దీంతో అది మూవీకి బాగా ప్లస్ అయిందనే చెప్పాలి. అయితే గేమ్ ఛేంజర్‌పై ఇంకా పుష్ప రేంజ్ లో బజ్ క్రియేట్ అవ్వలేదు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్, సాంగ్స్ రెస్పాన్స్ బాగానే అందుకున్నాయి. కానీ అనుకున్నంత ఎఫెక్ట్ చూపించలేదు. అదే సమయంలో శంకర్ లాస్ట్ మూవీ భారతీయుడు 2.. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చి డిజాస్టర్ గా మారింది. దాని వల్ల గేమ్ ఛేంజర్‌పై ఇంకా హిట్ బజ్ క్రియేట్ అవ్వలేదనే చెప్పాలి.

## బుక్ మై షోలో పుష్ప జోరు.. గంటలకు లక్ష!

అల్లు అర్జున్ పుష్ప 2 జోరు మామూలుగా లేదు. విడుదలకు ముందు ఏ స్థాయిలో అంచనాలను పెంచిందో అదే స్థాయిలో సినిమా విడుదల తర్వాత జోరు కొనసాగుతోంది. సినిమాకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్ ఏ స్థాయిలో జరిగిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముందు రోజు వరకు దాదాపుగా రూ.135 కోట్ల అడ్వాన్స్ బుకింగ్ జరిగింది. విడుదల రోజు సైతం బుక్ మై షోలో అత్యధికంగా టికెట్లు అమ్ముడు పోతున్నాయి. బుక్ మై షో లో రెండు మిలియన్‌ల ఇంట్రెస్ట్‌లతో టాప్ ప్లేస్‌లో ఉన్న పుష్ప 2 టికెట్ బుకింగ్‌లోనూ అదిరి పోయింది. బుక్ మై షో లో చివరి 24 గంటల్లో దాదాపుగా 1.2 మిలియన్ టికెట్లు అమ్ముడు పోయాయి. ఈ విషయాన్ని స్వయంగా బుక్ మై షో చూపిస్తుంది. అంతే కాకుండా ప్రతి గంట గంటకు ఎన్ని టికెట్లు బుక్ అయ్యాయి అనే విషయాన్ని సైతం బుక్ మై షో చూపిస్తూ ఉంటుంది. పుష్ప 2 సినిమా కోసం గంటలకు 97.74 వేల టికెట్లు అమ్ముడు పోయాయి. దాదాపు లక్ష టికెట్స్ గంటలో అమ్ముడుపోవడం అంటే మామూలు విషయం కాదు. గతంలో కల్కి సినిమాకు గంటలకు 95.7 వేల టికెట్లు అమ్ముడు పోయి రికార్డ్‌గా నిలిచింది. ఇప్పుడు పుష్ప 2 బుక్ మై షోలో సరికొత్త రికార్డును నమోదు చేయడం జరిగింది. ఈ స్థాయిలో టికెట్లు అమ్ముడు పోవడం చూసి మైత్రి మూవీ మేకర్స్ వారు సైతం షాక్ అవుతూ ఉంటారు. సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో రెండో షో నుంచి రెగ్యులర్ ఆడియన్స్ సైతం సినిమా కోసం టికెట్లు బుక్ చేస్తూ ఉన్నారు. రివ్యూలు చూసి సినిమాలను చూసే వారు వీకెండ్ కోసం టికెట్లు బుక్ చేస్తూ ఉన్నారు. బుక్ మై షో డాటా ప్రకారం శని, ఆది వారాలకు సంబంధించిన షోలు దాదాపు 70 శాతం ఇప్పటికే హౌస్ ఫుల్ అయ్యాయి. మరో రోజు గ్యాప్ ఉన్న కారణంగా ఆ 30 శాతం షోలు సైతం ఫుల్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. పుష్ప 2 సినిమాలో అల్లు అర్జున్ నటనతో పాటు రష్మిక మందన్న నటన గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది.




సినీ వాయిస్ CINEMA

## నుస్రత్ భరూచా టాటూ అందాలు..

పిక్కలపై రెచ్చిపోయిన బికినీ అందాలతో కుర్రకారుకు కంటి మీద కునుకే లేకుండా చేస్తుంది బాలీవుడ్ భామ నుస్రత్ భరూచా. నలబై యేళ్ల వయస్సు దగ్గర పడుతున్నా.. ఏ మాత్రం తరగని అందాలో మైమరిపిస్తుంది. తాజాగా తన తొడపై టాటూను చూపిస్తూ రెచ్చిపోతుంది. భామ బికినీ అందాల షోకు అభిమానులు, నెటిజన్లు ఫిదా అవుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. బికినీ అందాల షోతో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టించేస్తోంది బాలీవుడ్ భామ నుస్రత్ భరూచా వయస్సు పెరుగుతున్నా అందాల ప్రదర్శనలో ఏ మాత్రం తగ్గడం లేదు. తాజాగా బికినీలో సోకులన్నీ వడ్డించేస్తూ మైమరిపిస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ బికినీ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ముద్దుగమ్మ అందాల షోకు నెటిజన్లు, అభిమానులు ఫిదా అవుతూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు . తొడలపై ఉన్న టాటూను చూపిస్తూ కుర్రాళ్లను కళ్లు తిప్పుకోకుండా చేస్తోందీ బ్యూటీ ముంబైలో జన్మించిన నుస్రత్, చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తి చూపించింది. టెలివిజన్ సీరియల్స్‌తో తన కెరీర్‌ను ప్రారంభించి, తర్వాత బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. 2006లో విడుదలైన 'జై సంతోషీ మా' సినిమాతో బాలీవుడ్‌కు పరిచయమైంది. ముఖ్యంగా 'లవ్ సెక్స్ ఆర్ ధోఖా' మరియు 'ప్యార్ కా పంచనామా' సినిమాల్లో ఆమె చేసిన పాత్రలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సినిమాల్లో ఆమె చేసిన పాత్రలు ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టాయి. టెలివిజన్ సీరియల్స్‌తో తన కెరీర్ ప్రారంభించి, బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నుస్రత్ భరూచా, తన నటనతో ప్రేక్షకుల మనసు దోచుకుంది.



క్రీడా వాయిస్

### ఆసియా ఛాంపియన్‌గా భారత్!




జూనియర్ ఆసియాకప్ హాకీ టోర్నీలో భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఫైనల్లో భారత్ 5-3 తేడాతో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో వరుసగా మూడో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఓవరాల్‌గా భారత్‌కు ఇది ఐదో టైటిల్. గతంలో భారత్ 2004, 2008, 2015, 2023లో విజేతగా నిలిచింది. భారత్ తరఫున ఆర్జిత్ నాలుగు గోల్స్(4వ నిమిషం, 18వ, 47వ, 54వ నిమిషం)తో సత్తా చాటగా.. దిల్ రాజ్ సింగ్(19వ) ఓ గోల్ కొట్టాడు. పాకిస్థాన్ తరఫున సుఫియాన్(30వ నిమిషం, 39వ నిమిషం) రెండు గోల్స్ నమోదు చేయగా.. హనన్ షాహిత్(3వ నిమిషం) ఓ గోల్ నమోదు చేశాడు.పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఆట ప్రారంభమైన మూడో నిమిషంలోనే పాకిస్థాన్ గోల్ నమోదు చేసి దూకుడు కనబర్చింది. అయితే నిమిషం వ్యవధిలోనే ఆర్జీత్ భారత్‌కు గోల్ అందించాడు. దాంతో స్కోర్లు సమమయ్యాయి. ఇరు జట్లు తీవ్రంగా ప్రయత్నించినా.. ఫస్ట్ క్వార్టర్‌లో మరో గోల్ నమోదు కాలేదు. రెండో క్వార్టర్ ఆరంభంలోనే ఆర్జీత్ సింగ్ మరో గోల్ కొట్టగా.. నిమిషం వ్యవధిలోనే దిల్‌రాజ్ సింగ్ మరో గోల్‌తో భారత్ ఆధిక్యాన్ని డబుల్ చేశాడు. రెండో క్వార్టర్ చివర్లో సుఫియాన్ గోల్ నమోదు చేయ డంతో ఫస్టాఫ్ ముగిసే సరికి భారత్ 3-2తో ఆధిక్యంలో నిలిచింది. సెకండాఫ్‌లోనూ ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. బంతిని పూర్తిగా తమ ఆధీనంలో ఉంచుకునేందుకు ప్రయత్నించాయి. ఈ క్రమంలో సుఫియాన్ 39వ నిమిషంలో గోల్ నమోదు చేసి స్కోర్లను సమం చేశాడు. దాంతో మ్యాచ్ మరింత ఉత్కంఠగా మారింది. చివరి క్వార్టర్ ఆరంభంలోనే ఆర్జీత్ సింగ్ గోల్ కొట్టి భారత్‌ను ఆధిక్యంలో నిలిపాడు. మరో ఏడు నిమిషాల వ్యవధిలో మరో గోల్ కొట్టి విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఆట చివరి 6 నిమిషాల్లో గోల్ కోసం పాకిస్థాన్ ప్రయత్నించినా సాధ్యం కాలేదు.


## తొలి టెస్ట్ ఓటమితో ఆసీస్ జట్టు భయం అలుముకుంది

టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్‌ను ఉద్దేశించి ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. సునీల్ గవాస్కర్ ఓ జోకర్‌లా మాట్లాడుతున్నాడని విమర్శించాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో శుభారంభం చేసిన టీమిండియా.. రెండో టెస్ట్‌కు సిద్ధమైంది. శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా జరిగే పింక్ బాల్ టెస్ట్‌లో భారత్, ఆసీస్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌ను ఉద్దేశించి గవాస్కర్.. ఓ పత్రికకు రాసిన కాలమ్ వివాదాస్పదమైంది. రెండో టెస్ట్‌కు ఆస్ట్రేలియా స్టార్ పేసర్ జోష్ హాజెల్ వుడ్ దూరమవుతున్నాడని గవాస్కర్ పేర్కొన్నాడు. తొలి టెస్ట్ పరాజయంతో ఆసీస్ జట్టులో భయం అలుముకుందని ఈ కాలమ్‌లో ప్రస్తావించాడు. 'తొలి టెస్ట్ ఓటమితో ఆసీస్ జట్టు భయం అలుముకుంది. అందుకే ఆ జట్టు మేనేజ్‌మెంట్ కొందరి సీనియర్లపై వేటు వేసింది. తొలి టెస్ట్ మూడో రోజు హాజెల్ వుడ్ మాట్లాడిన మాటలతోనే అతన్ని జట్టులో నుంచి తప్పించనున్నారు. బౌలర్లు ఏం చేయలేరని, బ్యాటర్లే ఆసీస్‌ను రక్షించాలని అతను అన్నాడు. ఆ వ్యాఖ్యలతో ఆ జట్టులోని సమస్యలు స్పష్టంగా కనిపించాయి. ఈ క్రమంలోనే అతను రెండో టెస్ట్ తుది జట్టులో చోటు కోల్పోయాడు. వాస్తవానికి హాజెల్ వుడ్ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి తప్పు లేదు. గతంలో టీమిండియా కూడా ఇలానే ఉండేది. ఇప్పుడు ఆసీస్‌లో అలా జరుగుతోంది.'అని పేర్కొన్నాడు.




అయితే సన్నీ వ్యాఖ్యలపై ఆసీస్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ ఓ పాడ్‌కాస్ట్‌లో స్పందించాడు. సునీల్ గవాస్కర్ కామెంట్స్ చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నాడు. సునీల్ గవాస్కర్ ఓ జోకర్‌లానే మాట్లాడుతున్నాడని వ్యాఖ్యానించాడు. అతని వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నాడు.'సునీల్ గవాస్కర్ ఇప్పుడు వినోద పరిశ్రమలో ఉన్నారని కొన్ని జట్లు అంటున్నాయి. ప్రస్తుతం ఆయన కామెంట్రీ ప్యానెల్‌లో సభ్యుడు. అలాంటి వ్యాఖ్యలను ఆయనకు వినోదాన్నిస్తే.. అదే కొనసాగించమనండి'అని పేర్కొన్నాడు. సునీల్ గవాస్కర్ కామెంట్స్‌పై ఆసీస్ మాజీ ఆటగాళ్లు కూడా విమర్శలు గుప్పించారు.

## సీజన్-11లో తెలుగు టైటాన్స్‌కు మరో ఓటమి



ప్రో కబడ్డీ ప్రీమియర్ లీగ్(పీకేఎల్) సీజన్-11లో తెలుగు టైటాన్స్‌కు మరో ఓటమి ఎదురైంది. మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 33-36తో యూపీ యోధాస్ చేతిలో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ ఆరంభం నుంచి అసాధారణ ప్రదర్శన కనబర్చిన తెలుగు టైటాన్స్ కీలక సమయంలో చేతులెత్తేసి ఓటమికి తల వంచింది. ఆరంభంలో దూకుడుగా ఆడిన తెలుగు టైటాన్స్ ఫస్టాఫ్ ముగిసే సమయానికి 17-10తో ఆధిక్యంలో నిలిచింది. రైడింగ్, ట్యాక్లింగ్‌లో సత్తా చాటి యూపీ యోధాస్‌ను ఒకసారి ఆలౌట్ కూడా చేసింది. సెకండాఫ్‌లో జూలు విదిల్చిన యూపీ యోధాస్ దూకుడుగా ఆడింది. వరుస పాయింట్లతో తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ చేసి ఆధిక్యంలో దూసుకెళ్లింది. మధ్యలో తెలుగు టైటాన్స్ పుంజుకొని యూపీ యోధాస్‌ను ఆలౌట్ చేయడంతో స్కోర్లు సమమయ్యాయి. మ్యాచ్ టైగా ముగుస్తుందని అంతా అనుకున్నారు. కానీ చివర్లో యూపీ యోధాస్ వరుస పాయింట్లతో పై చేయి సాధించడంతో పాటు విజయలాంఛనాన్ని పూర్తి చేసింది. యూపీ తరఫున సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ గగన్ గౌడ(15)తో పాటు భవానీ రాజ్‌పుత్(6) సత్తా చాటారు. తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్(11), మంజీత్(7) రాణించినా ఫలితం లేకపోయింది. ప్రస్తుతం తెలుగు టైటాన్స్ పాయింట్స్ టేబుల్‌లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇప్పటి వరకు 16 మ్యాచ్‌లు ఆడిన తెలుగు టైటాన్స్ 9 విజయాలు సాధించి ఏడింటిలో ఓటమిపాలైంది. మరోవైపు యూపీ యోధాస్ 15 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, ఒక టైతో ఐదో స్థానంలో నిలిచింది.మరో మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 39-32 తేడాతో హర్యానా స్టీలర్స్‌ను ఓడించింది. బెంగాల్ తరఫున మనీందర్ సింగ్(11), ప్రణయ్ రానే(6), మయుర్ కదమ్(5) రాణించారు. హర్యానా తరఫున వినయ్(10), శివమ్ పటారే(8) రాణించినా ఫలితం లేకపోయింది.ఆరంభం నుంచి ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. దాంతో ఫస్టాఫ్ ముగిసే సరికి 17-17తో సమంగా నిలిచాయి.

### ఓపెనర్ కేఎల్ రాహులే: రోహిత్ శర్మ




ఆస్ట్రేలియాతో పింక్ బాల్ టెస్ట్‌కు టీమిండియా ఓపెనర్ ఎవరా? అనే సందిగ్ధతకు కెప్టెన్ రోహిత్ శర్మ క్లారిటీ ఇచ్చాడు. కేఎల్ రాహులే ఓపెనర్‌గా కొనసాగుతాడని స్పష్టం చేశాడు. మిడిలార్డర్‌లో తాను బ్యాటింగ్ చేస్తానని వెల్లడించాడు. ఈ నిర్ణయం తనకు కష్టమైనా.. జట్టుకు అదే బెస్ట్ అని అభిప్రాయపడ్డాడు. ఆసీస్‌తో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో శుభారంభం చేసిన టీమిండియా.. రెండో టెస్ట్‌కు సిద్ధమైంది. శుక్రవారం నుంచి అడిలైడ్ వేదికగా ప్రారంభంకానున్న డే/నైట్ టెస్ట్‌లో ఆతిథ్య ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్ శర్మ పింక్ బాల్ మ్యాచ్‌తోనే రీఎంట్రీ ఇవ్వనున్నాడు.రోహిత్ శర్మ గైర్హాజరీలో కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా సత్తా చాటాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే రోహిత్ రాకతో ఓపెనర్ ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఈ మ్యాచ్ నేపథ్యంలో గురువారం మీడియాతో మాట్లాడిన రోహిత్ శర్మ.. ఓపెనింగ్ స్లాట్‌పై క్లారిటీ ఇచ్చాడు. 'కేఎల్ రాహులే ఓపెనింగ్ చేస్తాడు. నేను మిడిలార్డర్‌లో ఏదొక స్థానంలో బ్యాటింగ్ చేస్తా. బ్యాటర్‌గా ఇది నాకు కష్టమే. కానీ జట్టుకు ఇదే బెస్ట్ ఆప్షన్. ఎలాంటి నిర్ణయమైనా జట్టు విజయం కోసమే తీసుకుంటాం. తొలి టెస్ట్‌లో యశస్వి జైస్వాల్-కేఎల్ రాహుల్ అద్భుతంగా ఆడారు. నా కొడుకును ఎత్తుకొని మరి వారి బ్యాటింగ్ చూశాను. రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అందుకే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయాల్సిన అవసరం లేదనిపించింది. భవిష్యత్తు గురించి ఇప్పుడే చెప్పలేం. పరిస్థితులను బట్టి మార్పులు ఉంటాయి.ఓవర్‌సీస్‌లో కేఎల్ రాహుల్‌కు మంచి రికార్డ్ ఉంది. జట్టులో కొనసాగేందుకు అతను పూర్తి అర్హుడు. తొలి టెస్ట్‌లో భారత్ విజయం సాధించడంలో రాహుల్ కీలక పాత్ర పోషించాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి డబుల్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పాడు. పెర్త్ వంటి వికెట్‌పై నిలకడగా ఆడటం సులువైన పనికాదు. టీమ్ కాంబినేషన్‌ను మార్చాల్సిన అవసరం లేదనిపించింది. తన సతీమణి రితికా సజ్దే ప్రసవ సమయంలో ఆమె పక్కనే ఉండేందుకు రోహిత్.. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. నవంబర్ 15న రోహిత్ శర్మకు రెండో సంతానంగా కొడుకు పుట్టాడు. అతనికి అహాన్ అని పేరు పెట్టారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com